**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 11-05-2025 | సంపుటి : 11 | సంచిక : 109 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తాం

### : పాక్‌స్థాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు అంత ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ



ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. అనంతరం నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది.

## త్రివిధ దళాధిపతులతో మోదీ అత్యున్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ: భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రం కావడంతో కీలక సమావేశం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు తన నివాసంలో త్రివిధ దళాధిపతులతో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబాల్ సైతం పాల్గొ?న్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. అనంతరం నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు .మరోవైపు ఇండియా-పాక్ సైనిక



ఉద్రిక్తలపై సౌదీ విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్‌తో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఫోనులో సంభాషించారు. పాక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పలు దేశాల మద్దతును జైశంకర్ కూడగడుతున్నారు. దీనికి ముందు, ఇండియా, పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తాజా పరిణామాలపై విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాకు వివరించారు. పాక్ చర్యలు రెచ్చగొట్టేలా ఉన్నాయని, దాడులపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తోందని మిస్రి చెప్పారు. పాక్ దాడులను దీటుగా జవాబిస్తున్నట్టు తెలిపారు.

## వీర జవాన్ మురళీ ఫ్యామిలీకి బాలయ్య అండ.. నెల జీతాన్ని



శ్రీసత్యసాయి, మే 10: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్యే. ఈనెల 12న (సోమవారం) మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ మృతదేహం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈరోజు సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత ( నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు.

## భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ.. స్వాగతించిన జమ్మూకశ్మీర్ సీఎం

ఇంటర్నెట్ డెస్క్: భారత్, పాక్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం కుదరడాన్ని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్వాగతించారు. ఈ ఉద్రిక్తతల్లో బాధితులుగా మారిన వారిని ఆదుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. రెండు రోజులుగా పాక్ దళాలు జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాల్లో పౌర నివాసాలను కూడా టార్గెట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో సామాన్య పౌరులు కొందరు మృతి చెందగా మరెంతో మంది గాయాల పాలయ్యారు. సైనికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. అయితే, పాక్‌పై భారత్ యుద్ధం తప్పదన్న తరుణంలో ఇరు దేశాలు తక్షణ



కాల్పుల విరమణకు అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. పూర్తిస్థాయి కాల్పుల విరమణ తక్షణం అమల్లోకి రావడాన్ని స్వాగతించారు. ఈ పరిణామాలు కాస్తంత ముందుగా జరిగి ఉంటే ఎన్నో ప్రాణాలను కాపాడగలిగి ఉండేవారమని అన్నారు. ఈ ఘర్షణలతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ముదింపు వేసి బాధితులకు సాంత్వన కలిగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. గాయపడ్డ వారందరినీ ప్రభుత్వ పథకాలతో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ఎయిర్‌పోర్టులు తెరుచుకుని హజ్ యత్రా యథాతథంగా కొనసాగుతుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

## ఆర్మీకి విరాళాల వెల్లువ.. నెల జీతం ఇచ్చిన ఏపీ స్పీకర్

అమరావతి, మే 10: భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఆర్మీకి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. సైనికులకు తమ వంతు సహాయం అందించేందుకు తెలుగు రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు తమ నెల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. దేశ సాయుధ దళాలు ఉగ్రవాద నిర్మూలనలో చూపిస్తున్న ధైర్యం ప్రతీ భారతీయునికి గర్వకారణమన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న జవాన్లకు తన వంతు సంఘీభావంగా, సైనికులకు బాసటగా తన నెల జీతం రూ.2,17,000/ జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దేశ భద్రత కోసం సాయుధ దళాలు చేస్తున్న కృషి దేశ ప్రజలందరిలో జాతీయభావనను పెంపొందించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. జవాన్ల కోసం ప్రత్యేక పూజలుమరోవైపు ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని.. ఇండియన్ ఆర్మీ క్షేమంగా ఉండాలంటూ రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయాల్లో ఆర్మీ కోసం రాజకీయ నేతలు పూజలు చేస్తున్నారు. విశాఖలోని మురళినగర్‌లో ఉన్న వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రత్యేక పూజలు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత సైనికులు, ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికులకు శారీరక శక్తితో పాటు మనోధైర్యం ఇవ్వాలని ప్రత్యేక పూజలు చేశామన్నారు. భారత్ ఉగ్రవాదులపై దాడులు చేస్తుంటే పాకిస్థాన్ మన దేశ పౌరులపై దాడులు చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు. ముష్కరులపై యుద్ధంలో భారత్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. భారత్ విశ్వగురువుగా మారాలి: పాకా సత్యనారాయణప్రధాని మోదీకి, వారి మంత్రివర్గానికి, సైన్యానికి ఖచ్చితమైన విజయం చేకూరాలని భీమవరం దేవాలయాల్లో పూజలు చేశామని ఎంపీ పాకా సత్యనారాయణ తెలిపారు. తీవ్రవాదాన్ని అణిచే ధర్మపోరాటంలో భారత్ తరపున ప్రపంచం



మద్దతు తెలుపుతుందన్నారు. ఆధ్యాత్మిక శక్తి, దైవ బలం భారత్‌కు అందాలన్నారు. ముష్కరులు అంతా ఈ యుద్ధంలో నేలమట్టమై వారి స్థితి గతులు మారిపోవాలని తెలిపారు. ఈ ధర్మ యుద్ధంలో భారత్ విశ్వగురువుగా నిలబడాలని ఎంపీ పాకా సత్యనారాయణ ఆకాంక్షించారు. కడప జిల్లాలోని గండి ఆంజనేయస్వామి ఆలయంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, బీజేపీ నాయకులు, ప్రజలు పూజలు చేశారు. యుద్ధంలో ప్రాణాలు కోల్పో యిన వీరజవాన్ల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని పూజలు చేశారు. పాకిస్థాన్‌తో తలపడుతున్న జవాన్లకు శక్తినివ్వాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్లు ప్రత్యేక పూజలు చేశారు. యుద్ధంలో పాల్గొనడానికి మాజీ సైనికుల అవసరం వస్తే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నామని రిటైర్డ్ జవాన్లు తెలిపారు.

## ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకో.. జగన్‌పై లోకేష్ ఫైర్

అమరావతి, మే 10: ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ ఫైర్ అయ్యారు. ఫేక్ పార్టీ వైసీపీకి మంత్రి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ హయాంలో జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా లేని సమయంలో




కూడా మంగళగిరి ప్రజలకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయంతో చేయూతనందించానని.. అందంతా తన సొంత నిధులతో చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లోకేష్ ట్వీట్ ఇదే..'జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాది మందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చాము. ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను' అని చెప్పుకొచ్చారు.

## శ్రీనగర్, ఉధంపూర్ లోని ఆస్పత్రులపై పాక్ దాడులు చేస్తోంది: సోఫియా ఖురేషి



ఢిల్లీ: శ్రీనగర్, ఉధంపూర్ లోని ఆస్పత్రులపై పాకిస్థాన్ దాడులు చేస్తోందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాక్-భారత్ సరిహద్దుల కాల్పుల మోత మోగుతుండడంతో ఆమె మీడియాతో మాట్లాడారు. పాక్ ఆర్మీ నిరంతరంగా పశ్చిమ సరిహద్దుల్లో దాడులు చేస్తోందని, పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్‌లాంచర్లను ధ్వంసం చేశామని, పాకిస్థాన్ డ్రోన్లు, లాంగ్‌రేంజ్ ఎయిర్‌క్రాఫ్టలతో దాడులు చేస్తోందని కల్నల్ వివరించారు. భారత్‌లోని 26 ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడి చేసిందని, అర్ధరాత్రి 1.40 గంటల తరువాత పాకిస్థాన్ దాడులు తీవ్రతరం చేసిందని, శ్రీనగర్, ఉధంపూర్, బటిండా, భుజ్‌లో దాడులకు పాల్పడుతోందని సోఫియా ఖురేషి పేర్కొన్నారు. పలుచోట్లు పాఠశాలలు, వాయుసేన ఆస్పత్రులపై కూడా దాడులు చేస్తోందని, శ్రీనగర్ నుంచి నలియా వరకు పాక్ భారీ దాడులకు పాల్పడుతోందని, భుజ్, బటిండాలోని ఎయిర్‌స్టేషన్లపై పాక్ దాడి చేసిందని, పంజాబ్‌లోని ఎయిర్‌బేస్‌లను పాక్ లక్ష్యంగా చేసుకుందని, పాక్ ప్రయోగించిన డ్రోన్లు టర్కీకి చెందినవిగా గుర్తించామన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 11-05-2025

## ప్రపంచానికి తెలిసొస్తున్న భారత్ సత్తా

అద్భుతం జరిగేటప్పుడు ఎవరూ గుర్తించలేరు, జరిగన తర్వాత ఎవరూ గుర్తించాల్సిన పని లేదు. ఇది ఇప్పుడు నరేంద్రమోదీకి సరిగ్గా సరిపోతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు భారత్ వాయు రక్షణ, దాడి సామర్థ్యాలు ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా మార్చేశాయి. ఇదే నిదర్శనం ఆయన దూరదృష్టికి. ఆపరేషన్ సిందూర్ విజయం తర్వాత జరిగిన పరిణామాలు దేశం వాయు రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంలో మోదీ ప్రభుత్వం చేసిన అవిశ్రాంత కృషికి నిదర్శనంగా ఉన్నాయి. భారత్ తన గగనతలాన్ని రక్షించుకోవడమే కాకుండా ప్రపంచ వేదికపై తన శక్తిని నిరూపించుకో గలిగింది. జాతీయ భద్రత పట్ల ప్రధానమంత్రి మోదీ అచంచలమైన నిబద్ధత ఎప్పటికప్పుడు రుజువు అవుతూనే ఉంది.:ఉగ్రమూకల భరతపట్టిన భారత్‌పై పాకిస్థాన్ రగిలిపోతోంది. అవసరం ఉన్నప్పుడు ఉగ్రకుక్కల్ని ఉసిగొల్పి పబ్బం గడుపుకోవడం పాకిస్థాన్‌కు అలావాటుగా మారింది. ఆ దేశం తమ సైన్యం కంటే ఎక్కువగా ఉగ్రవాదులనే నమ్ముకుంటోంది. అందుకే వారి స్థావరాలను ధ్వంసం చేసిన భారత్‌పై కక్ష పెంచుకుంది. సుందరమైన ప్రదేశాలు చూసేందుకు వెళ్లిన పర్యాటకులపై ఏప్రిల్ 22న కాల్పులు జరిపారు. 26 మంది పొట్టన పెట్టుకున్నారు. దీనికి ప్రతిగానే భారత్ ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. దీంతో పేట్రేగిపోయిన పాకిస్థాన్ భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు విఫలయత్నం చేస్తోంది. భారత్‌ను దొంగ దెబ్బ తీసేందుకు అర్ధరాత్రి వేళ క్షిపణి దాడులకు యత్నించింది. కానీ పాక్ కుట్రలను ముందే తెలుసుకున్న భారత్ ఆర్మీ అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టింది. ఇలాంటి పన్నాగాలు చేస్తుందన గ్రహించి అన్ని రక్షణ వ్యవస్థలను అలర్టే చేసింది భారత సైన్యం. పాకిస్తాన్ దాడులను తిప్పికొట్టడానికి భారత వైమానిక దళంలోని ఎా-400 క్షిపణి రక్షణ వ్యవస్థ చాలా అక్కరకు వచ్చింది. మొన్న, నిన్న రాత్రి జరిగిన దాడులను సమర్థంగా ఎదుర్కోగలిగింది. పాకిస్థాన్‌కు భయాన్ని పరిచయం చేసింది. గత దశాబ్దంలో భారత్‌రక్షణ మౌలిక సదుపాయాలను వ్యూహాత్మకంగా మార్చడానికి ఆ నిబద్ధత దారితీసింది. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీ అత్యాధునిక సాంకేతికత, వ్యవస్థలలో పెట్టుబడులపై ఫోకస్ చేసారు. దీని వల్ల భారత్ తన గగనతలాన్ని కాపాడుకోవడంలో సొంత శక్తిపై ఆధారపడగలిగింది. దీని కోసం బలమైన, మల్టీ లేయర్ వాయు రక్షణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి పెట్టింది. ఏదైనా ముప్పుకు వేగంగా పసిగట్టి కచ్చితత్వంతో రియాక్ట్ అయ్యే వాయు రక్షణ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసింది.ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం సాధించిన విజయానికి ప్రతీకారంగా పాకిస్తాన్ ఇటీవల ప్రారంభించిన క్షిపణి దాడులు సమర్థవంతంగా తిప్పికొట్టాయి మనై సేనలు. భారత సాయుధ దళాలను అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలతో సన్నద్ధం చేయడంలో మోదీ ప్రభుత్వం చూపిన దూరదృష్టి కారణంగా ఇది సాధ్యమైంది. పాకిస్తాన్ ప్రయోగించిన ప్రతి క్షిపణిని అడ్డగించిన విధానం మన వద్ద ఉన్న వ్యవస్థల సామర్థ్యాన్ని చెబుతోంది. వేగవంతమైన, సమన్వయంతో రియాక్ట్ అయిన విధానం భారత్‌లో బలపడిన వాయు రక్షణకు స్పష్టమైన సూచనగా చెప్పవచ్చు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో ఆధునీకరణపై దశాబ్ద కాలంగా చేసిన పెట్టుబడి ఫలితంగా ఇది సాధ్యమైంది. భారతదేశ భద్రత కోసం మోదీ ప్రభుత్వ దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంది. లేటెస్ట్ వాయు రక్షణ వ్యవస్థలు, సాంకేతికతలో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టింది. భారతదేశ రక్షణను బలోపేతం చేసిన కీలక కొనుగోళ్లు పరిణామాలు ఇవే:ఎా-400 ట్రయంఫ్ సిస్టమ్స్: ఈ అత్యాధునిక ఎా-400 క్షిపణి వ్యవస్థల ఐదు స్క్వాడ్రన్‌ల ఒప్పందం 2018లో జరిగింది. ?35,000 కోట్లకు సంతకాలు జరిగాయి. ఇది ఇప్పుడు దేశ వాయు రక్షణ సామర్థ్యంలో గేమ్-ఛేంజర్‌గా నిలిచింది. చైనా, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇప్పటికే మూడు స్క్వాడ్రన్లు పని చేస్తున్నాయి. అంటే భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత అధునాతన వైమానిక రక్షణ వ్యవస్థల్లో ఒకటిగా ఉంది.బరాక్-8 క్షిపణులు: 2017లో ఇజ్రాయెల్‌తో 2.5 బిలియన్ డాలర్లతో ఒప్పందం కుదిరింది. బరాక్-8 మధ్యస్థ-శ్రేణి ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణులను భటిండా వంటి కీలక ప్రదేశాల్లో ఉంచింది. ఈ క్షిపణులు భారతదేశ ఫ్రంట్‌లైన్ రక్షణలో కీలకమైన భాగంగా ఉన్నాయి. మోదీ ప్రభుత్వం స్వశక్తిపై దృష్టి పెట్టడం వల్ల ఆకాశ్ క్షిపణులు, ఆఖీఆా-అభివృద్ధి చేసిన కౌంటర్-డ్రోన్ టెక్నాలజీలు వంటి స్వదేశీ వ్యవస్థలు అందుబాటులోకి వచ్చాయి. ఈ వ్యవస్థలు భారతదేశం తన భద్రతా అవసరాల కోసం విదేశీ వనరులపై ఆధారపడకుండా చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ కేవలం రక్షణాత్మక బలం గురించి మాత్రమే కాదు. ఇది భారతదేశం శక్తి సామర్థ్యాలను కూడా ప్రదర్శించింది. మోదీ నాయకత్వంలో భారత్ బలీయమైన రక్షణ వ్యవస్థను నిర్మించుకోవడమే కాకుండా ఆపరేషన్ నిర్వహించడంలో చూపిన కచ్చితత్వం అందర్నీ ఆశ్చర్యపరిచింది. భారత్ అభివృద్ధి చేసిన సూసైడ్ డ్రోన్‌లు ఆపరేషన్‌ను విజయవంతం చేశాయి. ఇవి కీలకమైన లక్ష్యాలపై అనుకున్నట్టుగానే దాడులు చేశాయి. ఇజ్రాయెల్‌కు చెందిన హారప్ డ్రోన్‌లు, వంటి అధునాతన క్షిపణులతో కూడిన రాఫెల్ ఫైటర్ జెట్‌లను ఉపయోగంతో భారత్ దాడి సామర్థ్యాలను మరింత బలోపేతం చేసింది. ఈ ఆధునిక ఆయుధాలు, దళాల వేగవంతమైన సమన్వయంతో కూడిన స్పందన ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపాయి. తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి సాటిలేని శక్తిసామర్థ్యాలతో మోదీ నాయకత్వంలో భారత్ సిద్ధంగా ఉంది అనే మెసేజ్ ప్రపంచానికి వెళ్లింది. జాతీయ భద్రతపై మోదీకి ఉన్న ఆలోచన స్వల్పకాలిక విజయాల గురించి కాదు;

# ఆ రెండు దేశాలకు బైకాట్...

న్యూఢిల్లీ, మే 10, పహల్గామ్ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కూడా చాలా దేశాలు మద్దతు పలికాయి. పాకిస్తాన్ గడ్డపై ఉన్న ఉగ్రవాద శిబిరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఈ ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రశంసలు కురిపించాయి. అయితే టర్కీ, అజర్‌బైజాన్ మాత్రం.. పాకిస్తాన్‌కు బాసటగా నిలిచాయి. భారత్ చేపట్టిన చర్యలను ఖండించాయి. ఆ రెండు దేశాలు భారత్‌ను వ్యతిరేకిస్తూ.. అదే సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ప్రకటించడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా అజర్‌బైజాన్, టర్కీలకు బిగ్ షాక్ తగిలిందిభారత్, పాకిస్తాన్ మధ్య ప్రస్తుతం తలెత్తిన తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కీలక నిర్ణయాలకు తెర లేపాయి. పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్న దేశాలైన టర్కీ, అజర్‌బైజాన్‌లకు.. ఇప్పటి నుంచి కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ఆయా సంస్థలు కీలక ప్రకటన చేశాయి. అంతేకాకుండా ఈ రెండు దేశాలకు అనవసరంగా వెళ్లే వారు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని హితవు పలికాయి. ఒకవేళ భారతీయులు ఎవరైనా ఆ రెండు దేశాలకు వెళ్లాల్సి వస్తే అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటనల్లో చాలా అలర్ట్‌గా ఉండాలని సూచిస్తున్నాయి. ఫేమస్ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ 'కాక్స్ అండ్ కింగ్స్'



టర్కీ, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్తాన్‌లకు కొత్త బుకింగ్‌లను కొన్నిరోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించి కాక్స్ అండ్ కింగ్స్ డైరెక్టర్ కరణ్ అగర్వాల్ తాజాగా ఒక ప్రకటనను విడుదల చేశారు. అజర్‌బైజాన్, టర్కీ, ఉజ్బెకిస్తాన్ దేశాలకు అనవసరమైన ప్రయాణాలను ప్రస్తుతం విరమించుకోవాలని పేర్కొన్నారు.మరోవైపు ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అచ్చం ఇలాంటి సూచనలే చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, దాని తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు మరింత అలర్ట్‌గా ఉండాలని కోరింది. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని హితవు పలికింది. ఈ రెండు దేశాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకునే ముందే తాజా ట్రావెల్ అడ్వైజరీలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్ మై ట్రిప్ ఫౌండర్ నిషాంత్ ట్వీట్ చేశారు.అదే సమయంలో ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే ఈ రెండు దేశాలకు చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని ట్రావోమింట్ తేల్చి చెప్పింది. అయితే అత్యవసర పరిస్థితుల్లో మాత్రం ఎమర్జెన్సీ ఫ్లైట్ బుకింగ్‌లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.మరోవైపు.. పాకిస్తాన్‌తో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్‌లో కూడా పలు రాష్ట్రాల్లో హోటల్ బుకింగ్‌లపై తీవ్ర ప్రభావం కనిపిస్తోంది. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ సహా సరిహద్దు రాష్ట్రాల్లోని హోటల్ బుకింగ్‌లను కస్టమర్లు భారీగా రద్దు చేసుకుంటున్నట్లు హోటల్ ప్రతినిధులు తెలిపారు. భద్రత దృష్ట్యా పర్యాటకులు ఆయా రాష్ట్రాల్లో పర్యటించేందుకు భయపడుతుండటంతో బుకింగ్‌లు రద్దు అవుతున్నాయని పేర్కొంటున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ప్రయాణాలపై కూడా ప్రభావం చూపుతున్నాయని తెలుస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్న దేశాలకు ట్రావెల్ సంస్థలు బుకింగ్‌లు నిలిపివేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# పాకిస్తాన్ ఆర్మీకి చుక్కలు చేపిస్తున్న బీఎల్ఏ



లాహోర్, మే 10, భారతదేశంతో తూర్పు సరిహద్దులో ఉద్రిక్తత మధ్య, పాకిస్తాన్ ఇప్పుడు పశ్చిమ సరిహద్దులో కూడా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బలూచిస్తాన్‌లో స్వాతంత్ర్యం కోరుతూ బలూచ్ తిరుగుబాటుదారులు పాకిస్తాన్ భద్రతా దళాలపై దాడులను ముమ్మరం చేశారు. బలూచిస్తాన్‌లోని ఐదు చోట్ల యోధులు పాకిస్తాన్ సైన్యంపై మెరుపు దాడి చేశారు. పాక్ ఆర్మీ స్థావరాలలో క్వెట్టా, ఉతల్, సోహ్‌బత్‌పూర్, పంజ్‌గుర్ ఉన్నాయి. మీడియా కథనాల ప్రకారం, కనీసం మూడు ప్రధాన సాయుధ బలూచ్ గ్రూపులు ప్రావిన్స్‌లోని అనేక ప్రాంతాలపై నియంత్రణను ప్రకటించుకున్నాయి. రెండు రోజులుగా బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ సైన్యం, తిరుగుబాటు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణల సందర్భంగా అనేక పేలుళ్లు, కాల్పుల సంఘటనలు సంభవించాయి. సోషల్ మీడియాలో షేర్ అవుతున్న చిత్రాలు, వీడియోలలో, పాకిస్తాన్ జాతీయ జెండాను తొలగించి, బలూచ్ జెండాను చాలా చోట్ల ఎగురవేశారు, బలూచ్ తిరుగుబాటుదారులు క్వెట్టాలో ఫైజాబాద్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌పై దాడి చేయగా, సిబిలోని ఆర్మీ క్యాంప్‌పై గ్రెనేడ్‌లతో దాడి చేశారు. గురువారం నాడు, క్వెట్టాలో నాలుగు వేర్వేరు ప్రదేశాలలో గుర్తు తెలియని సాయుధ దుండగులు దాడులు చేశారు.బలూచిస్తాన్ స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 'రేడియో జ్రుంబేష్ ఇంగ్లీష్' ప్రకారం, బలూచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్ దళాలు, వారి మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకుని కెచ్, మస్తుంగ్, కాచిలలో కనీసం ఆరు మెరుపు దాడులు నిర్వహించింది. ఈ మేరకు బలూచ్ రచయిత మీర్ యార్ బలూచ్ సోషల్ మీడియా చీ ఖాతాలో పేర్కొన్నారు. బలూచ్ ప్రజలు ఇప్పుడు తమ సొంత జెండాలను ఎగురవేసి పాకిస్తాన్ జెండాలను తొలగిస్తున్నారన్నారు. ప్రపంచం తమ దౌత్య కార్యకలాపాలను పాకిస్తాన్ నుండి ఉపసంహరించుకుని స్వతంత్ర బలూచిస్తాన్‌కు తరలించాల్సిన సమయం ఆసన్నమైందని మీర్ యార్ బలూచ్ పేర్కొన్నారు.పాకిస్తాన్ ప్రభుత్వం, పాక్ సైన్యం బలూచిస్తాన్ పై నియంత్రణ కోల్పోతున్నాయని పాకిస్తాన్ మాజీ ప్రధాన మంత్రి షాహిద్ ఖాకాన్ అబ్బాసి చేసిన ప్రకటన తర్వాత ఈ దాడులు జరిగాయి. భద్రతా దళాలు లేకుండా సీనియర్ ప్రభుత్వ అధికారులు బలూచిస్తాన్‌లో ప్రయాణించలేరని కూడా ఆయన అన్నారు. ఇదిలావుంటే, కెచ్ జిల్లాలోని దష్టుక్ ప్రాంతంలో బిఎల్ఎ ఉగ్రవాదులు రిమోట్ కంట్రోల్డ్ ఐఇడితో పాకిస్తాన్ సైన్యానికి చెందిన బాంబు నిర్వీర్యం బృందాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసి ఒక సైనికుడిని చంపారు.భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు పాకిస్తాన్ ప్రతిస్పందించడంలో బిజీగా ఉన్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ఈ ఆపరేషన్ కింద, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం లక్ష్యంగా దాడులు నిర్వహించింది. అప్పటి నుండి, పాకిస్తాన్ అనేక డ్రోన్, రాకెట్ దాడులను విఫలం చేసింది.

# దేవరకొండ నుంచి జమ్మూకు...

మహబూబ్ నగర్, మే 10, ఇప్పటికి కూడా మన దేశంలో చాలా కుటుంబాలు తమ పిల్లలను ఆర్మీకి పంపాలంటే ఇష్టపడరు. నిత్యం ప్రమాదాలతో చెలగాటం వద్దు అనుకుంటారు. ఉన్నంత కాలం బిడ్డలు తమ కళ్ల ముందే ఉంటే చాలనుకుంటారు. మరి అందరూ అలా ఆలోచిస్తే దేశ భద్రత ఎలా.. ఈ రోజు.. ఈ క్షణం మన ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు కారణం సరిహద్దులో ఉన్న సైనికులు.. వారిని దేశ రక్షణ విధులకు పంపిన కుటుంబాల త్యాగం.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రస్తుతం దేశంలో ఉద్రిక్త వాతావరణం ఉంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వల్ల భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తమ బిడ్డలకు వీర తిలకం దిద్ది యుద్ధభూమికి సాగనంపుతున్నారు కొందరు మాతృమూర్తులు. కన్నవాళ్లని, కడుపునపుట్టిన వాళ్లని వదిలి దేశసేవ కోసం విధులకు హాజరవుతున్న ఆర్మీ జవాన్లకు సెల్యూట్ చేస్తున్నారు. ఆ వివరాలు..నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం గొరిట గ్రామంలో సుమారు 42 మంది ఆర్మీ జవాన్లున్నారు. వారితో పాటు మండలంలో మరో ఇరవై మంది జవాన్లు ఉన్నారు. వీరంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడతో.. గ్రామంలోని ఆర్మీ కుటుంబాల స్పందన తెలుసుకోగా అందరి నోటా ఒకే మాట 'దేశం కోసం దేనికైనా సిద్ధం' అంటున్నారు. వారి కుటుంబ సభ్యులు దేశ రక్షణలో ఉన్నారని గర్వంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు ప్రస్తుత పరిస్థితి మీద స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.గొరిట గ్రామానికి చెందిన మతీన్ కుంటుంబం ఇద్దరు ఆర్మీ జవాన్లు ఉన్నారు. అన్నాతమ్ముళు .. ఆర్మీజవాన్లు నదీమోద్దీన్, సమీరోద్దీన్‌లు ఆర్మీ జవాన్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితిపై మతీన్ స్పందిస్తూ.. ముష్కరులకు మద్దతిస్తూ.. ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పి తీరాల్సిందే. భారత్ పేరు వింటేనే భయపడేలా చేయాలి. మా అన్న, తమ్ముడు ఇద్దరు ఆర్మీ జవాన్లుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు మాకు తెలిజేస్తూనే ఉన్నారు. మమ్మల్ని కన్నవాళ్లకు నేను అండగా ఉంటే.. కోట్లాదిమంది భారతీయులకు రక్షణగా మా అన్న, తమ్ముడున్నారు అంటూ

### కుటుంబం కోసం నేను.. దేశం కోసం నా సోదరులు

గర్వంగా చెప్పుకొచ్చాడు మతీన్.ఇక గొరిట గ్రామానికి చెందిన ఆంజనేయులు ఆర్మీ జవానుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా అతడి తల్లి మాట్లాడుతూ.. పహల్గాం దాడి అమానవీయం. ఇక ఏమాత్రం దయచూపకుండా ఉగ్రవాదులను ఏరిపారేయాల్సిందే. దేశ రక్షణకోసమే నా కుమారుడు వెళ్లాడు. ఈ భూమ్మీద ఎవరి ప్రాణాలు శాశ్వతం కావు.. బతికి ఉన్నప్పుడు ఏంచేశామన్నదే ముఖ్యం.నా కొడుకు జమ్మూ కశ్మీర్‌లో జవానుగా విధులు నిర్వహిస్తున్నాడు. మనదేశంవైపు కన్నెత్తి చూసేవాడెవడైనా సరే వదిలిపెట్టకూడదు అని చెప్పుకొచ్చారు. వీరే కాదు గ్రామంలోని ఏ ఆర్మీ జవాను కుటుంబాన్ని కదిలించినా ఇవే మాటలు వినిపిస్తున్నాయి. మా పిల్లలు దేశ రక్షణ విధుల్లో ఉన్నారంటూ గర్వంగా చెబుతున్నారు. వీరి దేశభక్తికి ప్రతి ఒక్కరు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్రం పారా మిలిటరీ బలగాల సెలవులు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొత్త,తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, వెల్దండ మండలం, కొత్త గ్రామానికి చెందిన అయిల మహేశ్‌గౌడ్ అనే జవాను సెలవులకు మధ్యలోనే విధులకు వెళ్లడానికి రెడీ అయ్యాడు.ఆర్మీలో నాయక్‌గా విధులు నిర్వహిస్తున్న మహేశ్‌గౌడ్ చైనా, పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతం అస్సాంలో కొంత కాలంగా పని చేస్తున్నారు. ఏప్రిల్ 19 నుంచి మే 19 వరకు నెల రోజుల పాటు సెలవులపై వచ్చారు

## సైన్యానికి మద్దతుగా భారతం

హైదరాబాద్,మే 10, భారత్ పాకిస్థాన్ ఉద్రిక్తతల వేళ.. భారత సైన్యం చూపుతున్న ధైర్య సాహసాలు, జవాన్ల పరాక్రమాలను యావత్ దేశం కీర్తిస్తోంది. శత్రు దేశం గడ్డ మీదకు వెళ్లి మరీ మనోళ్లు చూపుతున్న సత్తాను కొనియాడుతోంది. భారత సైన్యం శక్తిని తట్టుకోలేక.. సరిహద్దుల్లో కాల్పులకు తెగబడుతున్న శత్రు మూకలను బోర్డర్‌లో నిలిపేస్తున్న జవాన్లు కోసం ప్రముఖులు ఉదతాభక్తిగా విరాళంగా అందిస్తున్నారు.భారత్- పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో శత్రుమూకల కుట్రలను భగ్నం చేస్తూ జాతి రక్షణ కోసం సరిహద్దుల్లో సైనికుల పోరాడుతున్నారు. ప్రతి భారతీయుడు గుండెల మీద చేయి వేసుకుని ప్రశాంతంగా పడుకునేందుకు.. నిద్రాహారాలు మాని.. జాతి రక్షణే పరమావధిగా, ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాటం చేస్తున్న జవాన్లకు దేశం మొత్తం మద్దతుగా నిలుస్తోంది. వారి కోసం పలు రంగాల్లోని ప్రముఖులు ఒక్కొక్కరుగా కదిలి వస్తున్నారు.పాక్ దుస్సాహసంపై విరోచితంగా పోరాడుతన్న భారత సైన్యానికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కి తెలంగాణ ప్రజాప్రతినిధులందరూ ఒక నెల జీతాన్ని విరాళంగా అందించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలంతా ఒక నెల జీతాన్ని విరాళంగా ఇవ్వాలని కోరారు.భారత సైన్యానికి విరాళాల రూపంలో తమ వంతు సాయం చేసేందుకు సినీ నిర్మాత అల్లు అరవింద్ ముందుకు వచ్చారు. సింగిల్ మూవీ కలెక్షన్స్ నుంచి కొంత భాగాన్ని భారత సైనికులకు విరాళంగా ఇస్తున్నామని ప్రకటించారు. హీరో విజయ్ దేవరకొండ కూడా రాబోయే కొన్ని వారాల పాటు తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాల్లో వచ్చే లాభాల్లోని కొంత వాటాని భారత సైన్యానికి విరాళం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు మేడ్ ఫర్ ఇండియా అంటూ తన సోషల్ మీడియాలో షేర్ చేశారు.అటు మధ్యప్రదేశ్ ఇండోర్‌లోని ట్రక్ ఆపరేటర్లు, రవాణా సంఘాలు భారత సైన్యానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి 7.5 లక్షల ట్రక్కులను ఉచితంగా పంపడానికి ముందుకొచ్చాయి. ఈ మేరకు మధ్యప్రదేశ్ ట్రక్ ఆపరేటర్, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదకి ఒక లేఖ రాసింది.

## శంషాబాద్ విమానాశ్రయంలో భద్రత కట్టుదిట్టం

రంగారెడ్డి,హైదరాబాద్ శంషాబాద్ అంతర్జా తీయ విమానాశ్రయంలో అధికా రు లు భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో ఎయిర్పోర్టుకి భద్రత కల్పి స్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలి జెన్స్,ఎస్బీ పోలీ సుల సమన్వయంతో విమానాశ్ర యానికి భద్రత కల్పించారు. ఎయిర్పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవే క్షిస్తు న్నారు.ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికా రులు సూచించారు.పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికుల ను అధికా రులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా రు.శంషాబాద్ విమానాశ్రయం నుంచి జోధ్పుర్, శ్రీనగర్, అమృత్సర్, చండీగఢ్, రాజ్కోట్ వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేశారు. మరో వైపు శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్రయంలో బాంబు పెట్టిన ట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్త మైన పోలీసు లు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్తో విమానాశ్రయం లో తనిఖీలు చేపట్టింది. ఈ ఘటన అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## పాకిస్థాన్ దృశ్చర్యలను ప్రతిఒక్క భారతీయుడు తిప్పికొట్టాలి-ఓవైసీ

హైదరాబాద్,??హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో... ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో... మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వసలహాదారుడు షబ్బీర్ అలీలతో కలిసి ఓవైసీ పాల్గొన్నారు.??ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు అందజేసిన అనంతరం ఓవైసీ మాట్లాడుతూ... ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుందని విమర్శించారు.??భారతదేశం నుండి విడిపోయిన తరువాత పాకిస్తాన్... ఇక్కడి హిందువులకు, ముస్లిం ల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూసింది. ??పెహల్గామ్ లో కుటుంబ సభ్యుల ముందు అతికిరతకంగా హతమార్చారు. ??అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారు. పాకిస్తాన్ ఆర్మీ సివిలియన్స్ టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని... దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుంది. భారతదేశ ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని, సైనికులకు అండగా ఉంటామని ఓవైసీ స్పష్టం చేశారు.

## రవీంద్రభారతిని ప్రారంభించింది ఈరోజే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హైద్రాబాదులో రవీంద్ర భారతి అంటే ఒక సాంస్కృతిక కళా భవనము. సైఫాబాద్ ప్రాంతంలో నిత్యమూ ఏదో ఒక సాంస్కృతిక కార్యక్రమము జరుగుతూ రద్దీగా ఉంటుంది. దీనిని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో 1960, మార్చి 23వ తేదీన రవీంద్రభారతికి శంకుస్థాపన చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా రవీంద్రభారతి 1961, మే 11న ప్రారంభించబడింది. మంచి ప్లానింగ్, పార్కింగ్ సదుపాయాలు, చుట్టూ ప్రహరీలతో కట్టబడిన ఈ భవనము చూపులకు కనువిందు చేస్తూ ఉంటుంది. మొదట్లో ప్రభుత్వమే రవీంద్రభారతి నిర్వహణను చూసుకునేది. 1963లో స్వయంప్రతిపత్తి హోదా కల్పించడంతో 1989 వరకు మేనేజ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో దీని నిర్వహణ కొనసాగింది. 1989 నుంచి రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖకు అప్పగించడంతో, ఆ శాఖ సంచాలకులే దీని నిర్వహణ బాధ్యతలను చూసుకుంటున్నారు. ఇది మొత్తం ఏ సి (సెంట్రల్ ఏయిర్ కండిషన్ సిస్టం) చేయబడిన ఆడిటోరియం. స్టేజి ప్రక్కన కల గ్రీన్ రూమ్స్ అన్ని సదుపాయాలు కలిగి ఉంటాయి. క్షణాలలో స్టేజి అలంకరణ మార్పు చేస్తుంటారు. అందమైన ఉద్యానవనములు, ఫౌంటెన్స్, చుట్టూ ఉన్నాయి. ఒకేసారిగా వెయ్యి మంది కూర్చుని చూసే వీలు కల అతి పెద్ద ఆడిటోరియం. సమావేశాలకోసం సమావేశ మందిరం ఉంది. దీనిలో 150మంది కూర్చోవచ్చు. సినిమా ప్రదర్శనల కోసం పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్ ఏర్పాటుచేయబడింది. దీనిలో 112 సీట్లు ఉన్నాయి. రవీంద్రభారతి ప్రాంగణంలో ఘంటసాల కళా వేదిక ఉంది. దీనిని రెండు అంతస్తులుగా నిర్మించారు. ముందు వైపు హాలులో రవీంద్రనాధ్ ఠాగూర్ విగ్రహము ఉంది. దీని తలుపులు, ప్రక్క గోడలు అన్నిటికి నాణ్యమైన కలపను వాడారుజానపద, గ్రామీణ, ఆదివాసీ, శాస్త్రీయ కళారూపాల ప్రదర్శకు దశాబ్దాలపాటు వేదికగా నిలవడంతోపాటు సంప్రదాయ నాటక ప్రదర్శనకు, ఆధునిక నాటక ప్రయోగానికి కేంద్రంగా నిలిచిన రవీంద్రభారతికి ఇంటాక్ హైదరాబాద్ చాప్టర్ వారు 2017, ఏప్రిల్ 18న ఇంటాక్ వారసత్వ అవార్డును అందించారు.

## స్వచ్ఛ పల్లెలు కోసం యాప్

హైదరాబాద్, మే 10, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా స్వచ్ఛ పల్లెలే లక్ష్యంగా సరికొత్త యాప్‌ను రూపొందించింది. తద్వా రా చెత్త సేకరణ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపనుంది. ఎన్ని చర్యలు చేపట్టినా పం చాయతీల్లో చెత్త సేకరణ సరిగా ఉండకపోవడం, డంపింగ్ యార్డులతో పంచాయతీల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పెంచే దిశలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కార్యాచరణను రూపొందించారు. దీంతో చెత్త సేకరణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక యాప్ ను రూపొందించారు. వారం, పది రోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి రానున్నది. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు పీఎస్ యాప్ అందింది. ఆ యాప్‌లో పంచాయతీ ల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమాచారా న్ని పొందుపరుస్తున్నారు. ప్రతిరోజు కాలువలు, వీధులు, ఇన్ స్టిట్యూషన్లను శు భ్రపరి చే సమాచారం, ఫొటోలను చేరుస్తున్నారు. ఇప్పుడు అదే యాప్‌లో మరో ఆప్షన్‌ను ప్రభుత్వం చేర్చింది. ఆ ఆప్షన్ ద్వారా ప్రతిరోజు గ్రామంలో ఎన్ని నివాసాల నుంచి చెత్త సేకరించారు. ఎంత మేర చెత్త పోగయ్యింది. అందులో తడి చెత్త, పొడి చెత్త ఎం త వంటి సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శులు అప్‌లోడ్ చేయనున్నారు. యాప్‌లో అప్‌లోడ్ చేసిన సమాచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. సేకరించిన చెత్తను ఎక్కడో ఒక చోట డంప్ చేయకుండా చర్యలుతీసుకోనున్నారు. తడి చెత్తను 60 రోజులో ఎరువుగా మార్చాలి, కేజీ పొడి చెత్త 60 రోజుల్లో 150 గ్రాముల ఎరువుగా మారుతుంది. ప్లాస్టిక్, సీసాలు వంటి పొడి చెత్తను ప్లాస్టిక్ డిస్పోస్ కేంద్రాలకు తరలించడం లేక అమ్మేయడం చేస్తారు. ఎట్టి పరిస్థితుల్లో గ్రామాల్లో డంప్ చేయకూడదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఒక్కో వ్యక్తి కనీసం 100 గ్రాముల చెత్తను జనరేట్ చేస్తారని అంచనా. దానికనుగుణంగా ఆయా గ్రామాల్లో అంత మేర చెత్త సేకరణ జరగకపోతే పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేనట్టుగా గుర్తిస్తారు. అలాంటి సందర్భంలో పంచాయతీ కార్యదర్శిని అప్రమత్తం చేసి, చెత్త సేకరణ ప్రక్రియను మెరుగుపరిచేలా అధికారులు ఆదేశాలిస్తారు. యాప్ ద్వారా నిత్యం చెత్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛదనం పెరుగనున్నది.

## కల్లు రవాణాపై ఆంక్షలేమి లేవు

నల్గొండ, మే 10, తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం. చాలా మంది తాటి, ఈత కల్లును ఇష్టంగా తాగుతుంటారు. కొందరు దాన్ని వ్యసనం అంటే.. మరికొందరు అలవాటు పడిన ఓ సాంప్రదాయం అంటుంటారు. ప్రకృతి ప్రసాదించిన అమృతమని చెబుతుంటారు. పట్టణాల్లో నివసించేవారు సైతం పల్లెటూళ్ల నుంచి వచ్చే తమ బంధువులు, స్నేహితుల ద్వారా కల్లును తెప్పించుకుంటుంటారు. అయితే ఇలా తీసుకొచ్చే క్రమంలో కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ వెహికల్స్‌లో అయితే ఓకే కానీ.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అయిన ఆర్టీసీ బస్సుల్లో కల్లును తీసుకెళ్లొచ్చా..? ఇదే విషయంపై ఓ మహిళ యవ్వారం చర్చకు దారి తీసింది. నల్గొండ జిల్లా కట్టంగూరుకు చెందిన ఓ మహిళ కల్లు బాటిళ్లతో నల్గొండ బస్సు ఎక్కింది. అది గమనించిన డ్రైవర్, కండక్టర్ బస్సులోకి కల్లు తీసుకురాకూడదని చెప్రారు. కల్లు బాటిళు తీసుకెళ్లకూడదంటూ ఆమెను మధ్యలోనే దింపేశారు. దీంతో సదరు మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా ఆ బస్సుకు అడ్డుగా నిలబడి నిరసన వ్యక్తం చేసింది. ఇది తమ ఊరిలో చేసే సాంప్రదాయమని.. పుట్టిన రోజు సందర్భంగా కల్లు తీసుకెళ్తున్నానని వెల్లడించింది. కల్లు తీసుకెళ్తుంటే.. నువ్వెవ్వరు నన్ను ఆపేదంటూ కాసేపు హల్‌చల్ చేసింది. సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను శాంత పరిచారు. అనంతరం బస్సు అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్టీసీ బస్సుల్లో కల్లు తీసుకురాకూడదనే రూల్ ఏమైనా ఉందా..? కల్లును బస్సులో తీసుకుపోవడాన్ని ప్రభుత్వం నిషేదించిందా? తెలంగాణలోని దానిని బ్యాన్ చేశారా..? ఈ విషయంలో ఆర్టీసీ యాజమాన్యం స్పందించాలని కొంతమంది నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ఆ మహిళ యవ్వారం ఇప్పుడు కొత్త చర్చకు దారి తీసింది. ఇక రూల్స్ విషయానికొస్తే.. తెలంగాణలోని బస్సుల్లో కల్లు తీసుకెళ్లటం నిషేదం అంటూ స్పష్టమైన నిబంధనలు లేవు. సాధారణంగా ప్రయాణికులు తమ వ్యక్తిగత అవసరాల కోసం పరిమిత మోతాదులో తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండవచ్చు. అయితే ఎక్కువ మె?త్తంలో తరలించడం చట్టవిరుద్ధం కావచ్చు. వాణిజ్యపరమైన ఉద్దేశ్యంతో కల్లును తరలించటం పైనా నిషేదం ఉండొచ్చు. పరిమిత మోతాదులో కల్లును తీసుకెళ్లినా.. ప్యాకింగ్ సరిగా ఉండాలి, ఇతరులకు అసౌకర్యం కలిగించకూడదు.

# ఎడారిగా మారుతున్న మూసీ ప్రాజెక్టు

నల్గొండ, మే 10, నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో అతిపెద్ద ప్రాజెక్టు మూసీకి ముప్పు పొంచి ఉంది. ఓవైపు మూసీ జలాశయానికి పూడిక ముప్పు ముంచుకొస్తుండగా.. మరోవైపు జలాశయ నీటి సామర్థ్యం తగ్గి ఆయకట్టు విస్తీర్ణం తగ్గిపోయింది. ఉమ్మడి పాలకులకు తోడు.. గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం పుణ్యమం టూ మూసీ ప్రాజెక్టు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యింది. పలుమార్లు ప్రాజెక్టు గేట్లు వరద నీటికి కొట్టుకుపోయిన నీరంతా సముద్రం పాలయ్యింది. 42వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మిం చిన మూసీ ప్రాజెక్టు నేడు శిథిలావస్థకు చేరుకుంటోంది. ఏటా వరద నీటికి భారీగా మట్టి వచ్చి ప్రాజెక్టులోకి చేరుతోంది. ఇటీవల కేంద్ర జలసంఘం నిర్వహించిన సర్వేలోనూ మూసీ ప్రాజెక్టు 15 శాతానికి పైగా పూడిపోయినట్టు నివేదికతో సహా బహిర్గతం చేసింది. నిజానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నిండా ఉద్దండ నేతలే ఉన్నా.. మూసీ ప్రాజెక్టుపై మాత్రం శీతకన్ను వీడడం లేదు. మరోవైపు ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గి రైతాంగం భారీగా నష్టపోతున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో అప్పట్లో మంచి టెక్నాలజీ వినియోగించారు. ప్రాజె క్టుకు గేట్ల కింది భాగంలో 10 స్కవర్ గేట్లను ఏర్పాటు చేశారు. వరద నీటిరూపంలో ప్రాజెక్టు గేట్ల వద్దకు చేరే మట్టి, బురదను స్కవర్ గేట్లు ఎత్తి బయటకు పంపే వీలు ఉంటుంది. అయితే 1987లో మూసీకి వచ్చిన వరద తాకిడికి 8వ నంబర్ స్కవర్ గేటు పూర్తిగా కొట్టుకుపోయిందిశిథిలావస్థకు చేరిన 10 స్కవర్ గేట్లను కాం క్రీట్తో పూర్తిగా మూసేయడంతో అప్పటికీ సమస్య తీరిపోయింది. కానీ ప్రాజెక్టు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని చెప్పాలి. వాస్తవానికి రంగారెడ్డి జిల్లా వికా రాబాద్ అడవుల్లో మొదలై.. హైదరాబాద్, భువనగిరి, నల్లగొండ జిల్లాల మీదుగా సూర్యాపేటకు వచ్చి చేరుతుంది. పైప్రాంతంలోని వరద నీటితో పాటు ఉపనదులు, వాగులు వంకల్లోని ఇసుక, మట్టి కొట్టుకుని ప్రాజెక్టులోకి భారీగా చేరు తుంది. ఈ పరిస్థితిని అప్పట్లోనే అంచనా వేసిన నిపుణులు మూసీ ప్రాజెక్టుకు స్కవర్



గేట్లు ఏర్పాటు చేశారు. కానీ గత పాలకులు వాటిని పట్టించుకోకుండా కాంక్రీట్తో స్కవర్ గేట్లను మూసేయడంతో సిల్ట్ బయటకు పోయే పరిస్థితి లేకపోయింది. దీంతో మూసీ ప్రాజెక్టు ఏటేటా పూడిపోతోంది. మూసీ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాల పరిధిలోని 40 గ్రామాలకు చెందిన 41,800 ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగుకు నీటిని అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఆ సమయంలో ఆశించిన మేరకు వరద ప్రాజెక్టుకు చేరకపోవడంతో 1973లో దీన్ని యాసంగిలో ఆరుతడి పంటలకు నీటిని అందించే ప్రాజెక్టుగా మార్చిన అధికారులు సాగు విస్తీర్ణాన్ని 33వేల ఎకరాలకు కుదించారు. నిజానికి ఈ ప్రాజెక్టు నిర్మించిన మొదట్లో సదరు 4 నియోజకవర్గాల్లోని 45వేల ఎకరాలకు సాగునీరు, సూర్యాపేట పట్టణానికి తాగునీటిని అందించిన ఘన చరిత్ర ఉన్న ఈ ప్రాజెక్టులో పూడిక చేరడంతో ప్రస్తుతం కేవలం 30వేల ఎకరాలకు సైతం నీటిని అందించలేని దుస్థితికి చేరింది. పూడికతో నిండి ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోయింది. మూసీ ప్రాజెక్టులో పూడిక తొలగిస్తే.. దాదాపు 15వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం దక్కుతుంది. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం కంటే.. ఉన్న ప్రాజెక్టులను కాపాడుకుంటే.. ఎన్నో వ్యయప్రయాసలు తప్పుతాయని రైతాంగం అభిప్రాయపడుతోంది. కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) గతేడాది హైడ్రోగ్రాఫిక్, రిమోట్ సెన్సింగ్ సాంకేతికతతో నిర్వహించిన సర్వే మూసీకి పూడిక ముప్పును హెచ్చరించింది. దేశవ్యాప్తంగా 87జలాశయాలు పూడిక కారణంతో వేగంగా నీటినిల్వ సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్న సీడబ్ల్యూసీ సర్వేలో తెలంగాణలోని ఉస్మాన్సాగర్తో పాటు మూసీ జలాశయం ఉన్నాయి. మూసీ జలాశయంలో ఇప్పటికే 15.32శాతం మేర సెడిమెం టేషన్(పూడిక) ఉందని పరిరక్షణ చర్యలు తప్పనిసరని ఈ సర్వే సూచించింది. 4.46టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో నిర్మితమైన మూసీ నిర్మించిన నాటి నుంచి 2024వరకు 0.74టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయి ప్రస్తుత నీటినిల్వ సామర్థ్యం 3.72టీఎంసీలకు పడిపోయిందని పేర్కొంది. మూసీలో పూడిక తొలగింపు, పరిరక్షణ చర్యలు చేపట్టకుంటే 2084నాటికి జలాశయ సామర్థ్యం ఒక టీఎంసీ మేర తగ్గిపోతుందని హెచ్చరించింది.

## రైతులకు చేదు ఇచ్చిన మామిడి



మహబూబ్ నగర్, మే 10, మధుర ఫలమైన మామిడి, రైతులకు చేదు ఫలాన్ని ఇచ్చింది. తలెత్తుకునేలా చేస్తుందనుకున్న ఫలరాజు వాళ్ల కుత్తుకలపై అప్పులకత్తిని తెచ్చిపెట్టింది. ఫిబ్రవరి నెలలోనే ప్రతికూల వాతావరణంతో పూత, పిందెలు రాలిపోగా, మిగిలిన కాయలు ఇప్పుడు వడగండ్ల వానతో నేలపాలయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 13,468 ఎకరాల్లో మామిడి తోటలు సాగు కాగా, అందులో 1200 ఎకరాలు ఈదురు గాలులు, వడగండ్లతో ధ్వంసమయ్యాయిఅధికారులు పెట్టుకున్న దిగుబడి అంచనాలు తలకిందులయ్యాయి. 40,404 టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుందనుకుంటే, 16,161 టన్నులే చేతికొచ్చాయి. రైతులు సుమారు రూ.85లక్షల ఆదాయాన్ని కోల్పోయారు. వచ్చిన కొద్దిపాటి మామిడి కాయలను అమ్ముకుందామంటే మార్కెట్ సౌకర్యం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. జిల్లాలో ప్రధానంగా బంగినపల్లి, తోతాపురి, హిమాయత్, అల్ఫన్సా, సువర్ణరేఖ, నీలం, దషేరి, రసాలు వంటి మామిడి రకాలు ఉత్పత్తి అవుతుంటాయితెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సగటున 43.8 టన్నుల మామిడి దిగుబడికి జిల్లా ఊతంగా నిలుస్తోంది. సాధారణంగా ఏటా మార్చిలో మొదలయ్యే మామిడి సీజన్ జూన్ వరకూ సాగుతుంది. అందులో ఏప్రిల్, మే నెలల్లో మామిడి మార్కెట్ కళకళలాడుతూ ఉండేది. అయితే ఈ సారి పరిస్థితి అలా లేదు. కాసిన కొద్దిపాటి కాయల్లో సగానికిపైగా వడగండ్ల వానతో నేలరాలిపోయాయి. ఎకరానికి 3.5 టన్నుల మామిడి దిగుబడి అంచనాకు 1.5 టన్నుల పంటే వచ్చింది. కొందరు రైతులు కాయలను చెట్లకే వదిలేశారు. జిల్లా నుంచి కొత్తపేట మార్కెట్ తో పాటు రంగారెడ్డి జిల్లా కోహెడ, వరంగల్, జగిత్యాల జిల్లా కోరుట్ల మార్కెట్లకు మామిడిని తరలిస్తుంటారు. అక్కడ మార్కెట్లో చాలా వరకూ అమ్ముడుపోగా, మిగిలిన సరకు దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాలకు ఎగుమతి అవుతుంది. ఇప్పటికే కొన్ని రకాలు కోతకొచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఏం చెయ్యలేకపోతున్నామని రై?తులు ఆవేదన చెందుతున్నారు. కొందరి తోటల్లో కాయలు దాదాపుగా పక్వానికి వచ్చి చెట్లకే పండిపోతున్నాయి. ?మామిడి తోటలను గుత్తకు తీసుకున్న సంతోషం సగం పంట వడగండ్లతో నాశనం కావడంతో ఆవిరైంది. ఇప్పుడు కరోనా కారణంగా పూర్తిగా నష్టాల్లో కూరుకుపోయాం. ఎలా గట్టెక్కాలన్నది మాకు అర్థం కావడం లేదు.' అంటూ హుస్నాబాద్, అక్కన్నపట, కోహెడ మండలాల్లో తోటలను లీజుకు తీసుకున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి రూ.50వేల చొప్పున పెట్టుబడి పెట్టినట్టు వారు చెబుతున్నా కొందరు రైతులు ఇంకా తమకు డబ్బులు ఇవ్వలేదంటున్నారుజిల్లాలో మామిడి రైతులు తమ పంటను మార్కెటింగ్ చేసుకోవడానికి అనేక ఆటంకాలున్నాయి. మామిడిని నిల్వ చేసుకునేందుకు అవసరమైన ప్రభుత్వ కోల్డ్ స్టోరేజీలు లేవు. ప్రయివేటు కోల్డ్ స్టోరేజీలు రెండు ఉన్నాయి. ఒకటి సిద్దిపేట, మరొకటి ములుగులో ఉంది. బడా కాంట్రాక్టర్లే వీటిని వినియోగిస్తున్నారు. మామిడి రైతులు, ఎగుమతిదారులు, ఇతర అనుబంధ ఉత్పత్తుల తయారీలో ఉన్న వేలాది మంది ఆందోళనలో ఉన్నారు. ఏం జరుగుతోందో తెలియక సతమతం అవుతున్నారు. ప్రభుత్వమే మామిడి దిగుబడిని కొనుగోలు చేసి అమ్మకాలు చేపట్టాలని ఎప్పటి నుంచో రై?తులు డిమాండ్ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి అవుతున్న కమలాలు, యాపిల్స్ వంటి వాటి కొనుగోళ్లకు ఇక్కడి మార్కెట్లో ఆటంకాలు లేవని, ఇక్కడ పండిస్తున్న మామిడికి మార్కెట్ లేకపోవడం బాధకరమంటున్నారు .ప్రభుత్వాల ప్రకటనలకు చేతలకు పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాజీ మంత్రి హరీశ్ రావు బెనిషాన్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకొని మామిడికాయలను కొనుగోలు చేస్తామని ప్రకటించారు. నంగునూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ఈ విషయాన్ని చెప్పారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తరుణంలో కోల్డ్ స్టోరేజీలు ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండపోవని చెబుతున్నారు. మామిడితో పచ్చళ్లు పెద్ద స్థాయిలో తయారుచేస్తూ ఉంటారు. ఏటా ఈ సీజన్‌లో పచ్చళ్లు తయారు చేసి, మిగిలిన కాలమంతా దేశంలోని వివిధ ప్రాంతాల్లో అమ్మకాలు సాగించేవారు అనేకమంది ఈ జిల్లా గడ్డ మీద ఉన్నారు. ఆంధ్రులు పెంపొందించిన ఆవకాయతో అనుబంధం ఉండనే ఉన్నది. మామిడి తాండ్ర పరిశ్రమ కూడా జిల్లాలో అక్కడక్కడా మొదలవుతోంది. ఇక మామిడితో జామ్ వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఉన్నాయి.


## ఎకరం భూమి 95 లక్షలు

వరంగల్, మే 10, వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ ప్రాజెక్టు ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోంది. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న ఈ విమానాశ్రయానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి భూసేకరణ అతిపెద్ద అవరోధంగా నిలిచింది. అయితే.. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ సత్యశారద నేతృత్వంలోని అధికారుల బృందం గత కొద్ది రోజులుగా భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులతో జరిపిన నిరంతర చర్చలు ఫలించాయి. ఎట్టకేలకు తమ భూములను విమానాశ్రయ అభివృద్ధికి ఇవ్వడానికి రైతులు సానుకూలంగా స్పందించడం శుభపరిణామం. వరంగల్ నగరానికి అత్యంత సమీపంలో మామునూరు విమానాశ్రయం ఉండటంతో ఇక్కడి భూములకు మంచి విలువ ఉంది. అందుకే రైతులు తమకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిర్వాసిత గ్రామాలైన ఖిలా వరంగల్ మండలంలోని నక్కలపల్లి, సంగెం మండలంలోని గుంటూరుపల్లి, గాడిపల్లిలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే భూముల వివరాల సర్వేను పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా.. భూముల హద్దులు గుర్తించడం.. వాటి యాజమాన్య హక్కులను నిర్ధారించడం వంటి పనులు జరిగాయివరంగల్ ఎయిర్‌పోర్టు ఆలస్యానికి కారణం వారే: కేంద్రమంత్రి రామ్మోహన్ప్రస్తుతం మామునూరు విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) ఆధీనంలో 696.14 ఎకరాల భూమి ఉంది. విమానాశ్రయాన్ని విస్తరించేందుకు అధికారులు అదనంగా 136 మంది రైతుల నుండి మరో 253 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. ఈ భూసేకరణ కోసం గత సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసింది. భూసేకరణ ప్రక్రియ ఒక కొలిక్కి రాగానే విమానాశ్రయ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు కేంద్ర విమానయాన శాఖ కూడా ఇప్పటికే రూ. 450 కోట్లు కేటాయించింది. భూసేకరణ పూర్తయిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలియజేయగానే, ఏఏఐ విమానాశ్రయ విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించనుంది. నిర్వాసితులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు గతంలో చెల్లించిన పరిహారం మరియు ఇతర సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. నిర్వాసితులకు జనరల్ అవార్డు ప్రకారం ఎకరాకు రూ. 65 లక్షల చొప్పున ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే.. జిల్లా కలెక్టర్‌కు ఉన్న విచక్షణాధికారాలను ఉపయోగించి ఈ జనరల్ అవార్డుకు మరో 50 శాతం వరకు పెంచి ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఒకవేళ ఇది నిజమైతే.. నిర్వాసితులకు ఎకరాకు దాదాపు రూ. 95 లక్షల వరకు నష్టపరిహారం అందే అవకాశం ఉంది. ఒకవేళ ఇంత భారీ మొత్తం పరిహారం చెల్లిస్తే.. రాష్ట్రంలో ఇప్పటివరకు భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన అత్యధిక మొత్తం ఇదే అవుతుంది.

## దేశ రక్షణ కోసం ఒక నెల జీతం విరాళం

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు భారత రక్షణ నిధికి తాను ఒక నెల జీతం ఇస్తున్నట్లు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. తనతోపాటు శాసనమండలి వైస్ చైర్మన్, శాసనమండలి సభ్యులను కూడా భారత రక్షణ అనేది ఒక నెల వేతనాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాదుల నరమేధం తర్వాత భారత రక్షణ దళాలు చేపట్టిన అన్ని చర్యలను తమ సమర్థిస్తూ ఏకీభవిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే పూర్తిస్థాయి యుద్ధం జరిగేటట్లుగా కనబడుతుందని ఆయన చెప్పారు భారత్ పాకిస్తాన్ పై ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తుంటే పాకిస్తాన్ మాత్రం భారత పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం విశారకరమన్నారు. ఇది యుద్ధ నీతి కూడా కాదని ఆయన పాకిస్తాన్ చర్యలను తీవ్రంగా ఖండించారు. పాక్ ఆక్రమించే కాశ్మీర్ ను పూర్తిగా స్వాధీనం చేసుకుని భవిష్యత్తులో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడం లక్ష్యంగా తీసుకుంటున్న భారతీయులను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశానికి అండగా నిలవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. పాకిస్తాన్ తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకుంటున్న ప్రతి చర్యలను తాము పూర్తిగా సమర్థించడంతోపాటు దేశానికి రక్షణ వ్యవస్థకు అండగా నిలబడతామని ఆయన స్పష్టం చేశారు




## నేడు జాతీయ సాంకేతిక దినోత్సవం

భారతదేశ సాంకేతిక పురోగతికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశ సైన్యంజాతీయ రాజస్థాన్‌లోని ప్రోఖ్రాన్ టెస్ట్ రేంజ్ వద్ద శక్తి -1 అణు క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్షకి దివగంత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నాయకత్వం వహించారు. దీనిని ఆపరేషన్ శక్తి లేదా ప్రోఖ్రాన్ -2 అని పిలిచారు. రెండు రోజుల తర్వాత ఆపరేషన్ శక్తిలో భాగంగా భారతదేశం రెండు అణ్వాయుధాలను విజయవంతంగా పరీక్షించింది. శక్తి, ప్రోఖ్రాన్, న్యూక్లియర్ టెస్ట్ , స్మైలింగ్ బుద్ధ అనే మొదటి అణు పరీక్ష 1974లో జరిగాయి. రెండో అణుపరీక్షను 1998 మే లో భారత సైన్యం ప్రోఖ్రాన్ టెస్ట్ రేంజ్ వద్ద ఐదు వరుస న్యూక్లియర్ బాంబుల పరంపరను విజయంవంతంగా పరీక్షించింది. దీంతో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి భారతదేశాన్ని అణు రాష్ట్రంగా ప్రకటించడమే కాక మే 11ను జాతీయ సాంకేతిక దినంగా ప్రకటించారు. న్యూక్లియర్ క్లబ్‌లో చేరిన ఆరవ దేశంగా, అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక(ఎన్‌పీటీ)లో పాల్గొనని మొదటి దేశంగా నిలిచింది. 1999 నుండి టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు(టీడీబీ) ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. ప్రతి ఏడాది టీడీబీ ఒక కొత్త థీమ్ ని ఎంచుకుంటోంది. ఈ దినోత్సవం నిత్యజీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తోంది.

## పదేళ్ల నుంచి టీటీడీ ఉచిత వివాహాలు

తిరుమల, మే 10, శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోవాలనుకుంటున్న వధూవరులకు శుభవార్త. శ్రీవారి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వధూవరులకు ఉచితంగా వివాహాలను జరిపిస్తుంది. తిరుమల పాప వినాశనం రోడ్డులోని కల్యాణ వేదికలో వివాహాలు జరిపిస్తున్నామని టీటీడీ తెలిపింది.పురోహితుడు, మంగళవాయిద్యాలతో పాటు పసుపు, కుంకుమ, కంకణాన్ని ఉచితంగా టీటీడీ అధిస్తుంది. అయితే, వివాహానికి కావాల్సిన సామాగ్రిని వధూవరులే తీసుకెళ్లాలి. వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి.. వారురాలేని పక్షంలో సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాలని టీటీడీ పేర్కొంది. వివాహం అనంతరం రూ.300 ప్రత్యేక ప్రవేశం ద్వారా వధూవరులతో పాటు ఇరువురి తల్లిదండ్రులను కలిపి మొత్తం ఆరుగురిని ఉచితంగా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. ఆరు లడ్డూలను ఉచితంగా కౌంటర్లలో అందిస్తారు. అయితే, వధువుకు 18ఏళ్లు, వరుడికి 21ఏళ్లు నిండి ఉండాలి. ద్వితీయ వివాహాలు, ప్రేమ వివాహాలు నిర్వహించబోమని టీటీడీ పేర్కొంది.

స్లాట్ బుకింగ్ ప్రక్రియ ఇలా..

వివాహం కోసం బిబిజూబ://బిబిటవలజీబబిష్ట్రజీనిజీఎబ.జీజూ.ఐనీల.తిని వెబ్ సైట్ ద్వారా స్లాట్ నమోదు చేసుకోవాలి.

వధూవరులు తమ తల్లిదండ్రుల వివరాలతో పాటు ఆధార్ కార్డులను అప్ లోడ్ చేయాలి.

బర్త్ సర్టిఫికెట్ లేదా పదో తరగతి మార్కుల జాబితా/టీసీ జతచేయాలి.

వివాహ తేదీ, సమయాన్ని నిర్ణయించుకుని అప్ లోడ్ చేయాలి. ఆ తరువాత ధ్రువీకరణ పత్రం జారీ అవుతుంది.

ఆ పత్రాన్ని తీసుకొని వివాహ సమయానికి 6గంటల ముందు తిరుమల కల్యాణ వేదిక వద్ద ఉన్న కార్యాలయంలో వివరాలను పరిశీలించుకోవాలి. కల్యాణ వేదిక వద్ద హిందూ వివాహ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వధూవరుల వయసు ధ్రువపత్రాలు, నివాస ధ్రువ పత్రం, పెళ్లి ఫొటో, పెళ్లి పత్రిక, కల్యాణ మండపం రశీదుతో పాటు అవివాహితులుగా ఉన్నట్లు స్థానిక తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.

ఇతర వివరాలకు 0877-2263433 నంబర్ ను సంప్రదించవచ్చు.2016 నుండి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కళ్యాణ వేదిక వద్ద టీటీడీ ఉచితంగా వివాహాలు నిర్వహిస్తూ వస్తోంది. ఇప్పటి వరకు 26,214 వివాహాలు జరిపించినట్లు టీటీడీ తెలిపింది.

## నా జీతమంతా అనాధ పిల్లలకే

కాకినాడ, మే 10, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిద్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా ఉండేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే నెల జీతాన్ని ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించారు.పరిపాలనలో తనదైన ముద్ర వేసేలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముందుకెళ్తున్నారు. ఓవైపు తనకు కేటాయించిన శాఖలపై నిత్యం సమీక్షలు చేస్తూ? అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు పలువురికి సాయం చేస్తూ తనలోని ఉదారతను చాటుకుంటున్నారు. తాజాగా పవన్ కల్యాణ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని అనాథ పిల్లలకు అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని అనాథ పిల్లలకు అండగా తన నెల వేతనాన్ని ఇచ్చేందుకు పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం అందించనున్నారు. మిగిలిన వేతనం కూడా వారి బాగోగులకే ఖర్చు చేయనున్నారు. ప్రతి నెలా వారి ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజల సంక్షేమంతోపాటు సమస్యల పరిష్కారం తన బాధ్యత అని ఉద్ఘాటించారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. "పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని చెప్పారు."పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను. అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఖర్చు చేయనున్నాం. పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాం" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు.ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను.నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఈ చెక్కులను అందజేశారు. అందుబాటులో ఉన్న 32 మందికి స్వయంగా పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నగదును అందజేయగా? మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా అందజేయనున్నారు. ఇకపై ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేయనున్నారు.

## భారత్ రెండోసారి అణుపరీక్షలు నిర్వహించింది ఈరోజే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

1998లో మే నెలలో భారతదేశం రెండో అణు పరీక్షలను రాజస్థాన్ లోని పోఖ్రాన్‌లో నిర్వహించింది. వీటినే పోఖ్రాన్-2 అంటారు. 1998లో మే 11న మూడు, మే 13న రెండు మొత్తం ఐదు అణు పరీక్షలను పరీక్షించారు. అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి. ఈ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌లుగా ప్రధానమంత్రికి శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించిన ఎపిజె అబ్దుల్ కలామ్, అణుశక్తి సంఘం మాజీ అధ్యక్షుడు ఆర్.చిదంబరం వ్యవహరించారు. పోఖ్రాన్-2కు మరోపేరు ఆపరేషన్ శక్తి. మే 11న జాతీయ సాంకేతిక దినంగా జరుపుకొంటారు.

## తిరుమలలో అడగుడుగునా నిఘా

తిరుమల, మే 10, భారత్, పాక్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కలియుగ వైకుంఠ క్షేత్రం తిరుమలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. తిరుమల భద్రత దృష్ట్యా అణువణువు పర్యవేక్షిస్తున్నారు పోలీసు శాఖ. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో ఏరియా డామినేషన్ నిర్వహించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణంతో అప్రమత్తంగా ఉన్నామన్న పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలో ముఖ్యమైన ప్రాంతాల్లో తిరుమల ఒకటని, డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు తిరుమలలో ఏరియా డామినేషన్ గస్తీ నిర్వహించామన్నారు తిరుమల డీఎస్పీ విజయ్ శేఖర్. ఈ గస్తీ నిరంతరం కొనసాగిస్తా మన్నారు. ఆక్టోపస్ బలగాలు, విజిలెన్స్, పోలీసులతో కలిపి నాలుగు బృందాలుగా ఏర్పడి 138 మంది సిబ్బందితో తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు అలిపిరి వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. భక్తులను, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే కొండ కు అనుమతిస్తున్న భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంది.ఇక తిరుపతి విమానాశ్రయంలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఇండియా పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశంలోని విమానాశ్రయాల భద్రత పై కేంద్రం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు తిరుపతి విమానాశ్రయం అధికారులతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎయిర్పోర్ట్ భద్రత పై సమీక్ష చేశారు. ప్రతి ప్రయాణికుడ్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలని ఆదేశించారు. అనుమానిత వస్తువులు, ప్రయాణికుల లగేజీ ని డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేసి అనుమతించాలని విమానాశ్రయ భద్రత సిబ్బందికి సూచించారు. సిఐఎస్ఎఫ్, ఆక్టోపస్, జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొనగా ఈ మేరకు భద్రతా చర్యలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారుప్రస్తుత పరిణామాల నేపథ్యంలో శుక్రవారం తిరుమలలో ఏరియా డామినేషన్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా 130 మంది ఆక్టోపస్, పోలీసు, నిఘా మరియు భద్రత విభాగం, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం నాలుగు బృందాలుగా విడిపోయి పలు కార్యక్రమాలు చేపట్టారు.భారత్-పాక్ వార్ నేపథ్యంలో భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా ఏరియా డామినేషన్ నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, బస్టాండ్ వంటి రద్దీ ప్రాతాల్లో తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనికీ చేశారు. తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. ప్రతిరోజు తిరుమల తిరుపతి దేవస్థానాల భద్రతా వ్యవస్థ ఎంత అప్రమత్తంగా ఉందో దుండగులకు ఒక హెచ్చరికలాగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్వామి వారి భక్తులకు భరోసాలాగా సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందులో ఆక్టోపస్, పోలీస్, టీటీడీ నిఘా మరియు భద్రత సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. ఏరియా డామినేషన్ భద్రత సిబ్బంది నాలుగు గ్రూపులుగా విడిపోయి సిఆర్ఓ, ఆర్ టిసి బస్టాండ్, శ్రీవారి ఆలయం, నందకం పరిసర ప్రాంతాలు, ఎంబిసి మరియు శ్రీవారి మెట్టు తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

## ఆచితూచి దెబ్బ..

విజయవాడ, మే 10, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుందిఅయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

## చర్చానీయంగా జగన్ కామెంట్స్



గుంటూరు, మే 10, ఎక్కడ ఉన్నా.. ఎవ్వర్నీ వదలబోం.. పార్టీ నాయకుల సమావేశంలో జగన్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్న పోలీసుల పేర్లు రాసిపెట్టండి అని జగన్ చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యాఖ్యలపై పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది'మన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. ఎవ్వరినీ వదలం.. సప్త సముద్రాల అవతల ఉన్నా విడిచిపెట్టం.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం' అని వైసీపీ చీఫ్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కామెంట్స్‌పై ఇప్పుడు ఏపీ పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.'కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు.. కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తా. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్నది దుర్మార్గం. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో.. రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు' అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.'ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను చూశాక నేను ఒకటే చెబుతున్నాను.. ఇప్పుడు బాధపడుతున్న కార్యకర్తలకు పూర్తి న్యాయం చేస్తాను. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే.. ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు' అని జగన్ వ్యాఖ్యానించారు'ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటారు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము' అని జగన్ స్పష్టం చేశారు.జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు.. అటు రాజకీయ నాయకుల్లో.. ఇటు పోలీసు వర్గాల్లో చర్చకు దారితీశాయి. గతంలో కూడా జగన్ కొందరు పోలీసు అధికారుల పేర్లు చెప్పిమరీ వార్నింగ్ ఇచ్చారు. కానీ.. నేరుగా పేర్లు రాసిపెట్టండి.. తర్వాత వాళ్ల సంగతి చెబుదాం అని ఎప్పుడూ అనలేదు. దీంతో పోలీసుల్లో జగన్ కామెంట్స్‌పై చర్చ జరుగుతోంది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారులు దీనిపై చర్చించుకుంటున్నారు.జగన్ చేసిన ఈ కామెంట్స్ వైసీపీలో జోష్ నింపాయని.. ఆ పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. 'వాస్తవానికి క్షేత్ర స్థాయిలో మా పార్టీ కార్యకర్తలు, నాయకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే చాలామందిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వైసీపీ సానుభూతిపరులను ఇబ్బంది పెడుతున్నారు. ఇవన్నీ జగన్ దృష్టికి తీసుకెళ్లాం.

## ఎన్టీఆర్ జిల్లాల్లో స్పోర్ట్స్ సిటీ

విజయవాడ, మే 10, విజయవాడ-గుంటూరు నగరాల మధ్య కృష్ణా నది తీరంలో 34వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తోన్న అమరావతి నగరంలో ఇక విజయవాడ పరిసర ప్రాంతాలు కూడా భాగం కానున్నాయి. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి అవసరమైన భూములు ఎన్టీఆర్ జిల్లాలో రైతుల నుంచి భూముల్ని సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో ఇక ఎన్టీఆర్ జిల్లా కూడా భాగం కాబోతోంది. కృష్ణానదిలో ఉన్న లంక భూముల్ని స్పోర్ట్స్ సిటీ కోసం సమీకరించాలని భావించిన ప్రభుత్వం తాజాగా ఆ ప్రతిపాదనలు ఉపసంహరించుకుని ఎన్టీఆర్ జిల్లాలో భూములను సమీకరించేందుకు ప్రయత్నిస్తోంది. అమరావతి పై ఫుల్ ఫోకస్ పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఒకవైపు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూనే.. పనులు వేగవంతం చేయాలని చూస్తోంది. ఈనెల 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే. అటు తరువాత నిన్ననే క్యాబినెట్ సమావేశం జరిగింది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధానిని మున్ముందు కదిలించలేని పటిష్ట స్థితిలోకి చేర్చాలని నిర్ణయించారు. పార్లమెంట్లో గెజిట్ విడుదల చేసి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు అమరావతి రాజధానికి అనుసంధానంగా అన్ని రంగాలను అభివృద్ధి చేయాలని కూడా భావిస్తున్నారు. అందులో భాగంగా స్పోర్ట్స్ సిటీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదికి దగ్గరగా ఉన్న ఓ నాలుగు గ్రామాలను రాజధాని పరిధిలోకి తీసుకురావాలని భావిస్తోందిఅమరావతిలో క్రీడా పరంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వంకృతనిశ్చయంతో ఉంది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసి ప్రపంచంలోనే గుర్తింపు సాధించేలా అభివృద్ధి చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్న త్రిలోచనాపురం, మూలపాడు, కోటికలపూడి, జమీమాచవరం గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో భూములు సేకరించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారు. స్పోర్ట్స్ సిటీ కోసం ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నారు. అంతకుముందు కృష్ణా నదిలో ఉన్న చిన్నలంక, పెదలంక దీవులను సైతం అధికారులు పరిశీలించారు. అవి వరదలకు మునిగిపోయే అవకాశం ఉండడంతో వాటిని వద్దనుకున్నారు. వాటికి దగ్గరలో ఉన్న ఈ నాలుగు గ్రామాలను తాజాగా ఎంపిక చేశారు.మూలపాడులో ఇప్పటికే రెండు క్రికెట్ మైదానాలు ఉన్నాయి. ఈ ప్రాంతం స్పోర్ట్స్ సిటీకి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. మూలపాడు నుంచి అమరావతికి గ్రాండ్ ఎంట్రన్స్ ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు. కృష్ణానది మీదుగా ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించాలన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. అందుకే ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నట్లు సమాచారం. మూలపాడు లోనే అంతర్జాతీయ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ఉంది. గురువారం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు చెప్పారు. త్వరలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం దిశగా అడుగులు పడనున్నాయి. ఈ స్పోర్ట్స్ సిటీతోపాటుగా అక్కడే దేశంలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం ఈ నాలుగు గ్రామాలు ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్నాయి. వాటిని అమరావతి పరిధిలోకి తేవాలని క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందే ఆయా గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే తాము అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ నాలుగు గ్రామాల ప్రజలు ఏకాభిప్రాయానికి వచ్చారు. స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అక్కడే ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు రెండు వేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని కూడా భావిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఎందుకుగాను అధ్యయనం కోసం ఇటీవల మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఓ టీం గుజరాత్ లోని అహ్మదాబాద్ క్రికెట్ స్టేడియాన్ని పరిశీలించింది.విజయవాడ నగరానికి అతి సమీపంలో ఉన్న వ్యవసాయ భూముల్ని కూడా రాజధానిలో వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాను కూడా అమరావతి రాజధాని పరిధిలో కలిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అమరావతి నగరానికి కనెక్టివిటీ మొత్తం విజయవాడ మీదుగానే ఉంటుంది. హైదరాబాద్ నుంచి అమరావతి చేరుకోడానికి విజయవాడ వరకు ప్రయాణించాల్సి వస్తోంది.రాజధాని నిర్మాణం కోసం సేకరించిన భూముల్లో స్పోర్ట్స్‌సిటీ కోసం ప్రత్యేకంగా భూముల్ని కేటాయించే పరిస్థితులు లేకపోవడం ప్రత్యామ్నయాల వైపు ప్రభుత్వం దృష్టి సారించింది. స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు కోసం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని త్రిలోచనాపురం, మూలపాడు, కొటికలపూడి, జమీమాచవరం గ్రామాలను అమరావతి పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఎన్టీఆర్ జిల్లాలోని నాలుగు గ్రామాలను కూడా రాజధాని పరిధిలోకి కలిపితే కనీసం 4వేల ఎకరాలు ప్రభుత్వానికి సమకూరుతాయి. ఈ గ్రామాలు ప్రస్తుతం సీఆర్డీఏ పరిధిలో ఉన్నాయి

# బంగాళదుంప తింటే బరువు పెరుగుతారా?. ఎలా తింటే మంచిది?




బంగాళదుంప గురించి చాలా మంది అనేక అపోహలు ఉన్నాయి. దీనిని తింటే బరువు పెరుగుతారా? ఎలా తీసుకోవాలి అనే సందేహాలు ఉన్నాయి. బంగాళదుంపలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండడం వల్ల దీనిని బరువు పెరిగే ఆహారంగా భావించడం సహజమే. అయితే, బంగాళదుంపను సరైన పద్ధతిలో, సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకుంటే ఇది ఆరోగ్యానికి హానికరం కాదు. బంగాళదుంపలోని పోషక విలువలు బంగాళదుంప పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్లు, విటమిన్ అ, పొటాషియం, విటమిన్ ః6, డైట్‌రీ ఫైబర్ వంటి పోషకాలు అందిస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉండడం వల్ల, ఇది శరీరంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. కానీ బంగాళదుంపను పక్షవతంగా మరియు అదనపు ప్రాసెసింగ్ లేకుండా తీసుకుంటే, ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." బరువు పెరగడంలో బంగాళదుంప పాత్ర బంగాళదుంపలో అధిక కార్బోహైడ్రేట్లు ఉండటం వలన, ఎక్కువగా తీసుకుంటే అదనపు కేలరీలు శరీరంలో చేరి కొవ్వుగా మారే అవకాశం ఉంటుంది. దీని వల్ల, అధిక పరిమాణంలో తీసుకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలు (ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్) అధిక నూనెతో తయారవుతాయి, ఇవి ఆరోగ్యానికి హానికరం. తగిన విధంగా ప్రాసెస్ చేయని బంగాళదుంపలు బరువు పెరిగేందుకు కారణం కావచ్చు. బంగాళదుంపను తగిన పద్ధతిలో తినడం వల్ల కలిగే ప్రయోజనాలు సరైన విధానంలో బంగాళదుంపలను ఉడకబెట్టిన పద్ధతిలో తీసుకుంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. తక్కువ పరిమాణంలో కార్బోహైడ్రేట్లను శరీరానికి అందించడంలో ఇది సహాయపడుతుంది. తక్కువ ప్రాసెసింగ్ ఉన్న బంగాళదుంపలు శరీరానికి తగిన శక్తిని ఇస్తాయి, అందువల్ల ఇది శక్తి వనరుగా ఉపయోగపడుతుంది. బరువు పెరగకుండా తినడం ఎలా? తక్కువ పరిమాణంలో తీసుకోవడం: అధిక పరిమాణంలో కాకుండా, తగిన పరిమాణంలోనే బంగాళదుంపలు తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు చేరకుండా ఉంటుంది. వేయించకుండా ఉడికించడం, ఆవిరిలో వేపడం: ఉడకబెట్టిన బంగాళదుంపలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. అవి నూనె , ఫ్యాట్‌ను తగ్గిస్తాయి, దీనివల్ల బరువు పెరగకుండా ఉంటుంది. సమతుల్య ఆహారంతో కలిపి తినడం: బంగాళదుంపలను ప్రోటీన్, ఇతర కూరగాయలతో కలిపి తింటే శరీరానికి పూర్తి పోషక విలువలు అందుతాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" బంగాళదుంపను తీసుకోవడంలో జాగ్రత్తలు బంగాళదుంపను అధికంగా వేయించి లేదా జంక్ ఫుడ్ రూపంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఎక్కువ చక్కెర ఉన్నవారికి ఇది తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది, ఎందుకంటే ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుంది. సరైన పద్ధతిలో బంగాళదుంపలను తక్కువ పరిమాణంలో తీసుకుంటే, బరువు పెరిగే సమస్య తలెత్తదు. బంగాళదుంపలను ఆరోగ్యకరంగా తీసుకోవడం వల్ల శక్తిని అందించడంలో సహాయపడుతుంది, బరువు పెరగకుండా శరీరాన్ని సమతుల్యంగా ఉంచుతుంది.

# ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం అనేది ఆరోగ్య పరిరక్షణలో ఒక చక్కని సహజ పద్ధతిగా పరిగణించబడుతోంది. కరివేపాకు అనేది భారతీయ వంటలలో కీలకంగా ఉపయోగించే పత్రి, కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు మరింత విశాలంగా ఉన్నాయి. ఇది విటమిన్ ం, విటమిన్ ః, విటమిన్ అ, విటమిన్ ఇ, మరియు ఐరన్ వంటి పుష్కల పోషకాలు కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు కలుగుతాయి. 1. జీర్ణశక్తిని మెరుగుపరచడం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది మరియు కడుపులో మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. "అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి." 2. మధుమేహం నియంత్రణ కరివేపాకు మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది. ఖాళీ కడుపుతో దీన్ని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. కరివేపాకులో ఉండే యాంటీడయాబెటిక్ గుణాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రోజూ ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే, రక్తంలో గ్లూకోజ్ స్థాయి నిలకడగా ఉంటుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. 3. ఐరన్ లోపాన్ని తగ్గించడం కరివేపాకులో పుష్కలంగా ఐరన్ ఉంటుంది, ఇది రక్తహీనత (అనేమియా) సమస్యను తగ్గించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల శరీరంలో ఐరన్ పెరుగుతుంది, తద్వారా రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపడుతుంది. ముఖ్యంగా మహిళలకు ఇది చాలా ఉపయోగకరం, ఎందుకంటే వారిలో ఐరన్ లోపం ఎక్కువగా ఉంటుంది. 4. శరీరాన్ని డీటాక్స్ చేయడం కరివేపాకు డీటాక్స్ గుణాలు కలిగి ఉంది. ఖాళీ కడుపుతో దీనిని తింటే శరీరం నుండి హానికరమైన టాక్సిన్స్ తొలగిస్తాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, అలాగే జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇది శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. "పచ్చిమాంసం ఫ్రిజ్ లో పెట్టి తర్వాత వండుకు తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!" 5. చర్మ సౌందర్యం ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ వంటి పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది చర్మంపై ఉన్న ముడతలు, మొటిమలు, ఇతర సమస్యలను తగ్గిస్తుంది. క్రమంగా తినడం వల్ల చర్మం నిగారింపుగా, అందంగా ఉంటుంది. 6. హృదయ ఆరోగ్యం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ మరియు యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, ఇవి హృదయానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకుంటాయి, తద్వారా రక్త ప్రసరణ సరిగా జరుగుతుంది. దీని వల్ల హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకోవడం హృదయ ఆరోగ్యానికి ఉత్తమం. 7. కీళ్ళ నొప్పులు తగ్గడం కరివేపాకులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల కీళ్ళ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తీసుకుంటే కీళ్ళ సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ఉపయోగకరం. "పచ్చి కొబ్బరి తింటున్నారా? పోషకవిలువలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకోండి! " 8. జుట్టు ఆరోగ్యం కరివేపాకు తినడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే బీటా-కెరోటిన్ , ప్రోటీన్లు జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తాయి, జుట్టు రాలడం తగ్గించి, జుట్టును బలపరుస్తాయి. జుట్టు కాంతివంతంగా ఉండడానికి ఇది సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కరివేపాకు తినడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ఈ ప్రక్రియను రోజూ పాటించడం వల్ల శరీరం మొత్తం శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

# ఆవలింతలు ఎందుకు వస్తాయో తెలుసా..?



ఆవలింత సాధారణ చర్య, అయితే ఎక్కువగా ఆవలిస్తే ఆలోచించాల్సిన విషయమే. మీరు ఎక్కువగా ఆవలిస్తున్నారా? దానికి కారణాలు ఇక్కడ తెలుసుకోండి, నివారణ మార్గాలను చూడండి. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉండొచ్చు. కొన్ని సాధారణ కారణాలు ఇవే: సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించదు. దీంతో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శారీరకంగా లేదా మానసికంగా చాలా అలసిపోవడం కూడా ఆవలింతలకు దారితీస్తుంది.ఏమీ చేయకుండా బోర్‌గా ఉంటే ఆవలింతలు రావచ్చు. "మహిళలు లోదుస్తులు వల్ల లాభనష్టాలు ఇవే..!" గదిలో గాలి సరిగా లేకపోతే లేదా ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల ఆవలింతలు వస్తాయి.కొన్ని రకాల మందులు, ముఖ్యంగా నిద్ర మందులు, ఆవలింతలను ప్రేరేపిస్తాయి.స్లీప్ అప్నియా, అలర్జీలు, ఆస్తమా వంటి ఆరోగ్య సమస్యలు కూడా ఆవలింతలకు కారణం కావచ్చు.పార్కిన్సన్స్, మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి మెదడుకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో ఆవలింతలు ఎక్కువగా వస్తాయి.ఆందోళన, ఒత్తిడి వంటి భావోద్వేగాలు కూడా ఆవలింతలను ప్రేరేపిస్తాయి. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? పావుగంటలోనే మూడుసార్ల కంటే ఎక్కువగా ఆవలిస్తే ఆవలింతలతో పాటు వేరే ఆరోగ్య సమస్యలు కూడా ఉంటే ఆవలింతలు నిద్ర, పని లేదా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తే ఆవలింతలను తగ్గించడానికి చిట్కాలు: సరిగ్గా నిద్రించండి. రోజూ వ్యాయామం చేయండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.తగినంత నీరు తాగండి.ఒత్తిడిని తగ్గించుకోండి.పరిసరాలను చల్లగా ఉంచండి.కాఫీ, టీ వంటి కాఫీన్ ఉన్న పానీయాలను తక్కువగా తాగండి. " నత్తలు తింటే ఏమౌతుందో తెలుసా..?" కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । ముఖ్యమైన విషయం: ఆవలింతలు సాధారణంగా తీవ్రమైన సమస్య కాదు.


# పండ్లు తినడం మంచిదా? జ్యూస్ తాగడం మంచిదా?




పండ్లు తినడం మంచి ఆరోగ్యకరమైన అలవాటుగా పరిగణించబడుతుంది. పండ్లలోని పోషకాలు, విటమిన్లు, ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, పండ్లు తినడం మరియు వాటి జ్యూస్ తాగడం మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. రెండింటి వల్ల కలిగే ప్రయోజనాలు, లోపాలు గురించి తెలుసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యకరమైన ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఫైబర్ అధికంగా ఉండటం: పండ్లలో సహజసిద్ధంగా ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు ప్రాసెస్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. ఫైబర్ హృదయ ఆరోగ్యానికి మంచిది , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. "సీతాఫలం ఆకులు కన్పిస్తే ఇంట్లో తెచ్చిపెట్టుకోండి.. ఎందుకంటే?" మధుమేహం ఉన్నవారికి మంచిది: పండ్లలోని చక్కెర సహజమైనది కాబట్టి, ఇది నెమ్మదిగా శరీరంలో శోషితమవుతుంది. దీని వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించబడతాయి, ఇది మధుమేహం ఉన్నవారికి మంచి పరిష్కారం. యాంటీఆక్సిడెంట్లు అధికం: పండ్లలో విటమిన్ అ, విటమిన్ ం, ఇతర యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. డీహైడ్రేషన్ నుంచి రక్షించడం: పండ్లు సహజంగా నీటిని కలిగి ఉంటాయి, శరీరాన్ని ఆహ్లాదంగా ఉంచడంలో సహాయపడతాయి. కొన్ని పండ్లలో 80-90% నీటి శాతం ఉండటం వల్ల దాహం తీర్చడంలో, డీహైడ్రేషన్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. "రోజూ ఈ ఒక్క పండు తింటే చాలు రక్తపోటు రమ్మన్నా రాదు!" జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తి : జ్యూస్ త్రాగడం ద్వారా శరీరానికి వెంటనే గ్లూకోజ్ అందుతుంది, ఇది తక్షణ శక్తిని అందించడానికి ఉపయోగపడుతుంది. క్రీడాకారులు లేదా శరీర శ్రమ చేసే వారికి ఇది ఒక శక్తి వనరుగా పనిచేస్తుంది. : కోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి.. పాస్ పోర్ట్ కావాలి । బీ వెయిట్ మేనేజ్‌మెంట్: కొంతమంది మద్యం, మోటు పదార్థాలను తగ్గించడానికి జ్యూస్ తీసుకోవడం వల్ల శరీరానికి తేలిక ఉంటుంది. పండ్లు తినడానికి సమయం లేకపోతే, జ్యూస్ త్రాగడం వేగంగా శక్తి ఇవ్వవచ్చు. వివిధ పండ్ల మిశ్రమం: పండ్లను మిక్స్ చేసి జ్యూస్ రూపంలో త్రాగడం ద్వారా వేర్వేరు పండ్లలోని పోషకాలను ఒకేసారి తీసుకోవచ్చు. ఈ పండ్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి!!" తేడాలు - లోపాలు ఫైబర్ లోపం: పండ్లను తినేటప్పుడు అందే ఫైబర్, జ్యూస్ తీసుకోవడం ద్వారా అందదు. జ్యూస్ త్రాగేటప్పుడు ఫైబర్ తొలగిపోతుంది, ఇది జీర్ణ ప్రక్రియలో కొంత నెమ్మదింపుగా ఉంటుంది. చక్కెర అధిక శాతం: జ్యూస్ తీసుకోవడం వల్ల పండ్లలోని సహజ చక్కెర నేరుగా శరీరానికి అందుతుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను త్వరగా పెంచుతుంది, ఇది మధుమేహం ఉన్నవారికి, లేదా అధిక బరువు ఉన్నవారికి నష్టం కలిగిస్తుంది. తక్కువ తృప్తి: పండ్లను తిన్నప్పుడు తృప్తి త్వరగా కలుగుతుంది, కానీ జ్యూస్ త్రాగినప్పుడు ఈ తృప్తి ఉండదు. దీనివల్ల ఎక్కువ మోతాదులో జ్యూస్ త్రాగి అదనపు క్యాలరీలు తీసుకునే అవకాశం ఉంటుంది. కృత్రిమ పదార్థాల మిశ్రమం: మార్కెట్లో లభించే పండ్ల రసాల్లో రసాయనాలు, కృత్రిమ చక్కెరలు కలపడం వల్ల అవి ఆరోగ్యానికి మంచి ఎంపిక కాకపోవచ్చు. ఇలాంటి వాటిలో ఆరోగ్యకరమైన పోషకాలు తగ్గిపోతాయి. పండ్లను సహజసిద్ధంగా తినడం చాలా మంచిది, ఎందుకంటే ఫైబర్ సహా ఇతర పోషకాలు పొందవచ్చు. జ్యూస్ త్రాగడం కూడా మంచిదే కానీ, అది ఎక్కువ చక్కెర తీసుకోకూడదని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకునేందుకు రోజుకు కొన్ని పండ్లను తినడం ఉత్తమ ఎంపిక.

# రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాస్తే మంచిదేనా?

రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం అనేది చాలా మంది పాటించే సంప్రదాయం. దీని వల్ల జుట్టు ఆరోగ్యానికి కొంత మేలు జరుగుతుందని విశ్వసిస్తారు. అయితే, ఇది ప్రతి ఒక్కరికీ సరిపోదు, ఎందుకంటే జుట్టు రకం, ఆరోగ్య పరిస్థితి, తల చర్మం రకాన్ని బట్టి ఆయిల్ రాయడం మంచిదా లేదా అనేది మారుతుంటుంది. ఇది మంచి ఫలితాలను ఇవ్వాలంటే కొన్ని ముఖ్యమైన విషయాలను గమనించాలి. రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు: జుట్టుకు పోషణ: ఆయిల్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్, ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు వేర్లను బలపరుస్తాయి. తల చర్మంలో లోతుగా చేరి పోషణ ఇస్తుంది. ఉదాహరణకు, కొబ్బరి నూనె, ఆముదం నూనె వంటి వాటిలో విటమిన్ ఇ, లౌరిక్ యాసిడ్ వంటి పోషకాలు ఉండడం వల్ల జుట్టు కుదుళ్ళు బలపడతాయి. " బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..?" జుట్టు పెరుగుదల: తల చర్మానికి తగిన ఆయిల్ మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, ఇది జుట్టు కుదుళ్ళను ఉత్తేజపరచి జుట్టు పెరుగుదలను సులభతరం చేస్తుంది. చుండ్రు సమస్యల నివారణ: నీలగిరి, టీ ట్రీ ఆయిల్‌లలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చుండ్రు, తల చర్మ సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. రాత్రంతా ఈ ఆయిల్ తల చర్మంలో ఉండడం వల్ల ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. జుట్టు తేమను నిలుపుకోవడం: రాత్రిపూట ఆయిల్ రాస్తే జుట్టులో తేమ నిలుపుకుంటుంది. పొడిగా ఉన్న చర్మం ఉన్నవారు ఈ పద్ధతిని పాటించడం వల్ల తల చర్మం పొడిబారకుండా ఉంటుంది. "జుట్టు రాలుతుందని చింతించవద్దు.. ఈ సింపుల్ ట్రిక్స్‌తో నివారించుకోండి." జుట్టుకు రాత్రిపూట ఆయిల్ రాయడం వల్ల కలిగే సమస్యలు: అతి తేలికపాటి తల చర్మం: కొంతమందికి చర్మం ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండడం వల్ల రాత్రంతా ఆయిల్ పెట్టుకుని ఉండటం వల్ల పొల్లు, మొటిమలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో ఆయిల్ రాయడం అంత మంచిది



కాదు. జుట్టు రేచేతనంతో సమస్య: కొంతమంది వ్యక్తులు నిద్రలో తరచూ పక్కన తిరుగుతారు. ఇది ఉండే తల చర్మం లేదా బెడ్డు మీద జుట్టు రేచేయడం జరిగి, తల చర్మానికి ఇబ్బంది కలిగించే అవకాశముంది. తల చర్మం తక్కువ శుభ్రంగా ఉండడం: కొన్ని రకాల తల చర్మం సాధారణంగా తేమ ఎక్కువగా ఉంచుతుంది. దీనికి ఆయిల్ రాస్తే పొటాషియం, పొల్లు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. "జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే ఆయుర్వేద మూలికలు ఇవే!.. ఇంట్లోనే ఇలా ట్రై చేయండి" ఆయిల్ రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు: తగిన నూనెను ఎంపిక చేసుకోండి: మీ తల చర్మం రకం, జుట్టు అవసరాలు చూసుకుని ఆయిల్ ఎంచుకోవడం మంచిది. కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె వంటి నూనెలు ఎక్కువ మందికి ఉపయోగపడతాయి. పరిమిత మోతాదులో రాయడం: ఎక్కువ మోతాదులో కాకుండా తగిన పరిమాణంలో మాత్రమే ఆయిల్ రాయడం మంచిది. ఎక్కువ ఆయిల్ రాస్తే తల చర్మం, జుట్టు బరువుగా అనిపిస్తుంది. అదే రోజున కడగడం: రాత్రి ఆయిల్ రాసుకున్న తర్వాత మరుసటి రోజు తేలికగా ఒక స్నానం చేసి, ఆరిపోవటానికి వీలుగా శుభ్రం చేసుకోవాలి. మరుసటి రోజున స్నానం చేయకపోతే తల చర్మంలో మురికి పేరుకునే ప్రమాదం ఉంటుంది. రాత్రిపూట జుట్టుకు ఆయిల్ రాయడం, మంచి తల చర్మం కలిగినవారికి, జుట్టు పొడిగా ఉండే వారికి మంచి పరిష్కారంగా ఉంటుంది. అయితే, ప్రతి ఒక్కరికి రాత్రిపూట ఆయిల్ రాయడం అనేది అనువైనది కాదని గుర్తుంచుకోవాలి




# ఆర్యన్ ఖాన్ సిరీస్ లో ఆ స్టార్ హీరో పిల్లల క్యామియో!





బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. మామూలుగా హీరోల కొడుకులు ఎక్కువగా హీరోలే అవుతారు. కానీ షారుఖ్ ఖాన్ కొడుకు మాత్రం యాక్టింగ్ వైపు కాకుండా డైరెక్షన్ వైపు అడుగులేసి ఆ దిశగా సక్సెస్ అవాలని చూస్తున్నాడు. అయితే ఆర్యన్ ఖాన్ తన డెబ్యూని సినిమాతో చేయడం లేదు. ఆర్యన్ ఖాన్ ముందుగా ఓ వెబ్ సిరీస్ ను డైరెక్ట్ చేయనున్నాడు. ఈ వెబ్ సిరీస్ ఈ సంవత్సరమే నెట్‌ఫ్లిక్స్ లో రిలీజ్ కానుంది. మొదటి వెబ్ సిరీస్ కదా అని దీన్నేమీ ఆర్యన్ నార్మల్ గా తెరకెక్కించడం లేదు. చాలా భారీ క్యాస్టింగ్ తో ఈ వెబ్ సిరీస్ ను రూపొందిస్తున్నాడు ఆర్యన్. ఇందులో బాలీవుడ్ స్టార్ క్యాస్ట్ సల్మాన్ ఖాన్, అలియా భట్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్ సింగ్ లాంటి వారు గెస్ట్ రోల్స్ చేయనుండటంతో ఈ సిరీస్ పై భారీ బజ్ నెలకొంది. సైఫ్ అలీ ఖాన్ సంతానం సారా అలీ ఖాన్, ఇబ్రహీం అలీ ఖాన్ కూడా ఈ సిరీస్ లో నటించారని రీసెంట్ గా సైఫ్ వెల్లడించాడు. వేవ్స్ 2025 సమ్మిట్ లో భాగంగా నెట్‌ఫ్లిక్స్ సీఈఓ టెడ్ సరండోస్ తో మాట్లాడుతూ, సైఫ్ ఈ విషయాన్ని చెప్పాడు. అంతేకాదు, తాను ఆల్రెడీ ఈ సిరీస్ ప్రివ్యూ చూశానని, సిరీస్ ఎంతో అద్భుతంగా వచ్చిందని వెల్లడించాడు. ఈ సిరీస్ లో సారా, ఇబ్రహీం ఇద్దరూ కొన్ని నిమిషాల పాటూ కనిపించనున్నారని చెప్పారు. బాడ్స్ గా రూపొందుతున్న ఈ వెబ్ సిరీస్ ఒక సాధారణ వ్యక్తి అతని ఫ్రెండ్స్ గ్రూప్ తో కలిసి బాలీవుడ్ లో తమకంటూ తగిన గుర్తింపు, పేరు సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న జర్నీగా రూపొందింది. ఈ సిరీస్ తో షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ ఎలాంటి సెన్సేషన్ ను క్రియేట్ చేస్తాడో చూడాలి.



# గోవా బ్యూటీ పిల్లలని అలా పెంచుతుందట!


'దేవదాసు' సినిమాతో టాలీవుడ్‌లో కాకరేపిన గోవా బ్యూటీ ఇలియానా. తనదైన మార్కు గ్లామర్‌తో ఒకే ఒక్క సినిమాతో టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచి క్రేజీ ఆఫర్లని అతి తక్కువ టైమ్‌లోనే సొంతం చేసుకుని టాప్ హీరోయిన్‌ల జాబితాలో చేరింది. పోకిరి, కిక్, రాఖీ, మున్నా, జల్సా, జులాయి వంటి సినిమాలతో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించిన ఇలియానా ఆ తరువాత తెలుగులో క్రేజ్‌ని కోల్పోతూ వచ్చింది. వరుసగా సినిమాలు ఫ్లాప్ కావడం..అదే సమయంలో బాలీవుడ్ అవకాశాలు తలుపుతట్టడంతో టాలీవుడ్ని వీడి బాలీవుడ్‌కు చెక్కేసింది.! అక్కడి కూడా క్రేజ్ తగ్గడం, చెప్పుకోదగ్గ అవకాశాలు కూడా లేకపోవడంతో ఇల్లీబేబీ అక్కడ కూడా సినిమాలకు దూరంగా ఉండటం మొదలు పెట్టింది. కొంతమ కాలంగా ప్రేస్తున్న తన ప్రియుడు మైఖేల్ డోలన్‌ని పెళ్లి చేసుకున్న ఇలియానా ఓ బాబుకు జన్మనిచ్చింది. త్వరలో మరోసారి తల్లికాబోతున్న ఇలియానా తన పిల్లల గురించి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. పిల్లల్ని ఎలా పెంచాలనుకుంటోందో, వారు ఎలా ఉండాలో ఎలా ఉండకూడదో వివరించింది.



సోషల్ మీడియా వేదికగా పిల్లలని మంచిగా పెంచాలి తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటీ? అని అడిగారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇలియానా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'పిల్లల్ని ప్రేమ సంపాదించుకోవాలి' అనే విధంగా మాత్రం పెంచను. ఎందుకంటే నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి అది. ప్రేమ స్వతహాగా ఉండాలి. అది సం?పాదించుకుంటే వచ్చేది కాదు. గౌరవం ఆనందంలా ప్రేమ కూడా సహజంగా వచ్చేది. నేను సంతోషంగా, ఆరోగ్యంగా జీవించే దయగల పిల్లలుగా పెంచాలనుకుంటున్నాను. అందరు తల్లిదండ్రులు అలానే భావిస్తారు. పిల్లలు ఎంతగా ప్రేమించబుతున్నారో తెలుసుకోవడానికి నేను నా వంతు కృషి చేస్తాను. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, ఎమోషన్స్‌ని ఇష్టపడతాను' అంటూ వివరించిందీ ఇల్లీ బేబీ. గత ఏడాది హిందీలో నెండు సినిమాలు చేసిన ఇలియానా ఇంత వరకు మరో బాలీవుడ్ ప్రాజెక్ట్‌ని అంగీకరించలేదు.


# ఐకాన్ స్టార్ లిస్ట్ లో శ్రీనిధి చేరిందా!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. భారీ కాన్వాస్ పై చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సినిమాలో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారని ప్రచారం పీక్స్ లో జరుగుతుంది. దీనిలో భాగంగా చాలా మంది బ్యూటీల పేర్లు తెరపైకి వచ్చాయి. దీపికా పదుకొనే, శ్రద్ధా కపూర్, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, సమంత పేర్లు తెరపైకి వచ్చాయి. వీళ్లలో ముగ్గురు భామలు ఎవరు అవుతారు? అన్నది ఆసక్తికరంగా మారిందిఅయితే సమంతకు ఆ ఛాన్స్ రాలేదని ఇటీవలే క్లారిటీ ఇచ్చింది. దీంతో బన్నీ సరసన రేసులో సమంత ఎగ్జిట్ అయినట్లు అయింది. ఈ నేపథ్యంలో తాజాగా కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి పేరు తెరపైకి వస్తుంది. ఇందులో బన్నీకి మెయిన్ లీడ్ గా ఈ భామనే తీసుకుంటున్నారనే కొత్త ప్రచారం మొదలైంది. అట్లీ రాసిన పాత్రకు శ్రీనిధి పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని అందుకే తొలి అవకాశం ఆమెకే ఇస్తున్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇందులో వాస్తవం ఎంతో తెలియాలి. 'కేజీఎఫ్' తో శ్రీనిధి శెట్టి పాన్ ఇండియాలో వెలుగులోకి వచ్చిన సంగతి తెలసిందే. కానీ అటుపై పెద్దగా అవకాశాలు రాలేదు. ఇటీవల రిలీజ్ అయిన 'హిట్ 3'లో నటించింది. ఈ సినిమా మంచి విజయం సాధించింది. 'కేజీఎఫ్' కంటే హిట్ 3లో కాస్త మంచి రోల్ పడింది. నటనకు ఆస్కారం కనిపించింది.



అందమైన నటిగాను అమ్మడు హైలైట్ అయింది. ప్రచార కార్యక్రమాల్లోనూ పద్దతైన చీర కట్టుకుని కనిపించింది. హీరోయిన్ అయినా తనకంటు కొన్ని పరిమితులున్నాయని మోడ్రన్ దుస్తులకు..అందాల ప్రదర్శనకు దూరంగా ఉంది. ఆ రకంగా శ్రీనిధి డీసెంట్ గాళ్ల్ గా హైలైట్ అవుతుంది. మరి ఐకాన్ స్టార్ చిత్రంలో ఛాన్స్ వస్తే గనుక తిరుగుండదు.

# ఇండియన్ ఆర్మీకి అండగా రౌడీ 'నేను సైతం'!



దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ గత కొన్ని దశాబ్దాలుగా తీవ్రవాదాన్ని, తీవ్రవాదుల్ని పెంచి పోషిస్తూ మనపై దాడులకు తెగబడుతున్న విషయం తెలిసిందే. ఇంత కాలం సహనం, శాంతి అంటూ ఓపికగా ఎదురు చూసిన భారత్ పహల్గావ్ ఘటనతో పాక్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని ఆపరేషన్ సింధూర్ పేరుతో ఆపరేషన్ మొదలు పెట్టి షాక్ ఇచ్చింది. ఆక్రమిత పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఈ నెల 7న అర్ధ రాత్రి మెరుపు దాడులు చేసింది.పీఓకేలోని ఉన్న ఉగ్ర స్థావరాలని నేలమట్టం చేసి పాక్ ఉగ్రవాదాన్ని ఎలా పెంచి పోషిస్తుందో యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ హఠాత్పరిణామానికి షాక్ కు గురైన పాక్ మన స్థావరాలపై దొంగదెబ్బతీసే ప్రయత్నం చేసింది. దీనికి ధీటుగా స్పందించిన ఇండియన్ ఆర్మీ దాయిది దేశంపై మెరుపు దాడులు చేయడం మొదలు పెట్టింది. ఇండియన్ ఆర్మీ ధైర్యసాహసాలు, పాక్ కుటిలత్వాన్ని దెబ్బతీస్తున్న తీరుకు ఫిదా అవుతున్న సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సైన్యానికి మద్దతు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. భారత్ మాతాకీ జై అంటూ ఇండియన్ ఆర్మీకి అండగా నిలుస్తున్నారు. మేమున్నాం ధైర్యంగా ముందుకు సాగండి అంటూ ప్రోత్సహిస్తున్నారు. ఇదిలా ఉంటే రౌడీ హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. 'నాట్ జస్ట్ మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ఇండియా' రాబోయే వారాలకు 'రౌడీ బ్రాండ్ అమ్మకాల్లో కొంత భాగాన్ని భారత సాయుధ దళాలకు విరాళంగా అందిస్తాం. జై హింద్ మీ విజయ్' అంటూ విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాయాది దేశంతో యుద్ధం జరుగుతున్న వేళ నేను సైతం అంటూ రౌడీ హీరో ఇలా ముందుకు రావడంతో అభిమానులు, సినీ లవర్స్ విజయ్ దేవరకొండపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'లో నటిస్తున్న విషయం తెలిసిందే. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించినప ఈ మూవీకి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. విజయ్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్న ఈ మూవీ ఈ నెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.

# పదేళ్ల నుంచి అడుగుతున్నా పెళ్లికి నో!



: అల్లు శిరీష్ ప్రొఫెషనల్ కెరీర్ ఎలా ఉందన్నది చెప్పాల్సిన పనిలేదు. అన్నయ్య బన్నీలా తమ్ముడు మాత్రం పెద్ద స్టార్ కాలేకపోయాడు. ఇంకా నటుడిగా ప్రయత్నాలు చేస్తున్నాడు కానీ సరైన సక్సెస్ పడటం లేదు. గతేడాది 'బడ్డీ' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు గానీ పెద్దగా ఆడలేదు. అంతకు మందు రెండేళ్ల క్రితం 'ఊర్వశివో రాక్షసివో' అంటూ వచ్చాడు. ఆ సినిమా యావరేజ్ గా ఆడింది. ఇలా ఉంది శిరీష్ కెరీర్. మరి ఈ ఏడాది కొత్త సినిమా కబురు ఏదైనా చెబుతాడా? అన్నది చూడాలి. ఆ సంగతి పక్కన బెడితే శిరీష్ ఇంకా సింగిల్. పెళ్లి చేసుకోని సంగతి తెలిసిందే. ఇంకా తల్లిదండ్రుల దగ్గరే ఉంటున్నాడు. ప్రస్తుతం శిరీష్ వయసు 37 ఏళ్లు. తాజాగా ఓ సినిమా ఈవెంట్లో శిరీష్ పెళ్లి టాపిక్ వచ్చింది. అందులో అల్లు అరవింద్ పదేళ్ల నుంచి పెళ్లి చేసుకోమన్నా చేసుకోవడం లేదన్నారు. దీనికి బధులుగా శిరీష్ తాను చెప్పాలనుకున్నది చెప్పాడు. .సింగిల్ గా ఉండటం ఉత్తమం అన్నట్లు గా మాట్లాడాడు. ఇదే సమయంలో తన స్నేహితుల అనుభవాలు తనకు చెప్పినట్లు....వాళ్లలా తాను కూడా పెళ్లానికి బానిస కాకూడదు అన్నట్లు చెప్పుకొచ్చారు. పెళ్లి చేసుకుని తమలా బాధపడొద్దని స్నేహితులు సలహా ఇచ్చినట్లు చెప్పుకొచ్చాడు. మధ్యలో యాంకర్ సుమ కూడా దూరింది. కానీ టాపిక్ ఆమె వైపుగా డైవర్ట్ అవుతున్న సమయంలో నాకెందుకులే అని పక్కకు వెళ్లిపోయింది. మరి 37 వరకూ పెళ్లి చేసుకోని శిరీష్ అసలు కారణం ఏంటో చెప్పాలి. జీవితాంతం సింగిల్ గా ఉండిపోతాడా? మరో ఏడాది అగి చేసుకుంటాడా? అన్నది చూడాలి. ఇంట్లో మాత్రం తల్లిదండ్రుల నుంచి పెళ్లి చేసుకోమని తీవ్రమైన ఒత్తిడి ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం యువత కూడా పెళ్లిళ్లకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే.




# రూ.10 కోట్లతో హక్కులు.. సాంగ్ ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో!

ఇండియన్ మూవీస్ లోని దేశభక్తి గేయాల్లో ఇప్పటికే కొన్ని ఫుల్ పాపులర్ అయిన విషయం తెలిసిందే. అలాంటి వాటిలో 'సందేశే ఆతే హై' సాంగ్ ఒకటి. 1997లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన బోర్డర్ మూవీలోని ఆ పాట ఐకానిక్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు ఆ సాంగ్ తో మరోసారి మ్యాజిక్ క్రియేట్ చేయనున్నారు బోర్డర్-2 సినిమా మేకర్స్. బోర్డర్ మూవీకి సీక్వెల్ గా రానున్న బోర్డర్-2ను గత ఏడాది మేకర్స్ ప్రకటించారు. ఇప్పుడు ఆ సినిమా కోసం 'సందేశే ఆతే హై' సాంగ్ ను ప్రముఖ సింగర్స్ సోను నిగమ్, అరిజిత్ సింగ్ రీ క్రియేట్ చేయనున్నారు. కొత్త వెర్షన్ తో సందడి చేయనున్నారు. ఒరిజినల్ ట్రాక్ ను అప్పుడు సోను నిగమ్, రూప్ కుమార్ రాథోడ్ ఆలపించారు. యుద్ధ సమయంలో సైనికుల భావోద్వేగాలతో కూడిన ఆ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ పాట హక్కులు రూ.10 కోట్లకు బోర్డర్ 2 మేకర్స్ పొందినట్లు తెలుస్తోంది. టీ-సిరీస్ అధినేత, ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ చేసుకున్న ఆ డీల్.. సాంగ్ రీమిక్స్ క్యాటగిరీలో కొత్త రికార్డు క్రియేట్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే సందేశే ఆతే హై 2.0 మరోసారి ఒరిజినల్ ట్రాక్ లాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందనే నమ్మకంతో నిర్మాత భూషణ్ కుమార్ రూ.10 కోట్లు వెచ్చించినట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఒక గీతాన్ని తిరిగి సృష్టించడానికి ఒక నిర్మాత ఖర్చు చేసిన అత్యధిక ధరల్లో ఇది ఒకటిగా అంతా చెబుతున్నారు. అదే సమయంలో త్వరలో సందేశే ఆతే హై 2.0 రికార్డింగ్ జరగనుందని సమాచారం. ఇప్పటికే వర్క్ స్టార్ట్ అయినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోశాంజ్ తదితరులపై చిత్రీకరించనున్నారని వినికిడి. బోర్డర్ 2 చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.

# జగన్ పార్టీలోకి ఉద్యోగ సంఘ నేతలు

విజయవాడ, మే 10,ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం ఒకటి చోటుచేసుకుంది. సార్వత్రిక ఎన్నికల అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది నేతలు గుడ్ బై చెప్పారు. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఆ పార్టీకి భవిష్యత్తు లేదని భావించిన చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. చివరికి పార్టీలో ముఖ్య నేతలు కూడా తమ దారి తాము చూసుకుంటున్నారు. దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయి. మొన్న ఆ మధ్యన పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొందరు కాంగ్రెస్ నేతలు చేరుతారని ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం. వైసిపి హయాంలో చాలామంది ఉద్యోగ సంఘం నేతలు ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేశారు. వారంతా ఇప్పుడు అధికారికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ఉద్యోగులు, పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఉద్యోగ సంఘం మాజీ నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బివి సుబ్బారావు, ఏపీ ఎన్జీవో సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, రెవెన్యూ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయసింహారెడ్డి, కృష్ణ జిల్లా ఎన్జీవో సంఘం నాయకుడు తోట సీతారామాంజనేయులు, శ్రీకాకుళం జిల్లా మాజీ ఎన్జీవోస్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతం నుంచి ఈ నేతలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండేవారు. ఇప్పుడు అధికారికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం విశేషం.కూటమి ప్రభుత్వంప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయనందునే.. తామంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఉద్యోగ సంఘం మాజీ నాయకులు తెలిపారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం జరగడం లేదని.. ఇప్పటివరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు. ఉద్యోగులంతా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను తలచుకుంటున్నారని.. మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పుకొచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసేందుకు తాము కృషి చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ఉద్యోగులు పడుతున్న సమస్యలు, ప్రభుత్వంపై ఉద్యోగ వర్గాల ఆలోచనల్లో వచ్చిన మార్పులను జగన్మోహన్ రెడ్డికి వారు వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఉద్యోగుల ప్రయోజనాలకు సంబంధించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదని వారు చెప్పుకొచ్చారు.మరోవైపు జగన్మోహన్ రెడ్డిపాలనను ఉద్యోగ సంఘం మాజీ నేతలు ఆకాశానికి ఎత్తేశారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి తన సంక్షేమ పాలనతో గుప్తుల స్వర్ణ యుగాన్ని గుర్తుకు తెచ్చారన్నారు. కరోనా వంటి కష్టకాలంలో ప్రపంచమంతా ఇబ్బంది పడిందని.. కానీ ఏపీలో జగన్ మాత్రం సంక్షేమ పథకాలను ఆపకుండా రాష్ట్ర ప్రజలను తన కుటుంబంలో కాపాడుకున్నారని గుర్తు చేశారు. ఓటమి ప్రభుత్వం లక్షన్నర కోట్లకు పైగా అప్పులు చేసినా.. ఆ డబ్బంతా ఎటు పోయిందో అర్థం కావడం లేదని అన్నారు. మోసపూరిత హామీలతోనే కూటమి అధికారంలోకి వచ్చిందని.. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని తేల్చి చెప్పారు.

# 100 చోట్ల నేతల కరువు

కడప, మే 10,వైసిపి అధికారానికి దూరమైన తర్వాత పరిస్థితి మారిందా? ఇప్పుడే అసలు సిసలు కష్టాలు మొదలయ్యాయా? అధికారాన్ని అనుభవించిన వారు సైడ్ అవుతున్నారా? ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసినవారు ముఖం చాటేయడానికి కారణాలేంటి? ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగమే వికపించిందా? దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసిపి నాయకత్వం లోటు కనిపిస్తోందా? ఆ ప్రచారంలో నిజం ఎంత? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. జగన్ రెండోసారి విజయం కోసం చాలా రకాలుగా ప్రయోగాలు చేశారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100చోట్ల కొత్త అభ్యర్థులను ప్రకటించారు. కొందరిని పక్కన పడేయడం, వేరే జిల్లాల నేతలను తీసుకొచ్చి పోటీ చేయించడం వంటి ప్రయోగాలు చేశారు. ఒకటి కాదు రెండు కాదు వంద చోట్ల వరకు ఇదే పని జరిగింది. కానీ అన్నిచోట్ల వైసిపి అభ్యర్థులు ఓడిపోయారు. దీంతో పక్కకు తప్పించినవారు అసంతృప్తితో పార్టీ నుంచి బయటకు వెళ్తున్నారు. కొత్తవారు సైతం తమకెందుకులే అంటూ ముఖం చాటేస్తున్నారు. ఐదేళ్లపాటు మంత్రి పదవులు అనుభవించిన వారు సైతం సైడ్ అయిపోతున్నారు. దీంతో వైసిపి అంటే జగన్ మాత్రమే అన్నట్టు నియోజకవర్గాల్లో పరిస్థితి ఉంది. ఇది ఇలానే కొనసాగితే మాత్రం ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.వై నాట్ వన్ 175 అన్న నినాదంతో ఎన్నికల బరిలో దిగారు జగన్. వ్యతిరేకత ఉన్నచోట కొత్తవారిని ప్రయోగించారు. అయితే ఒక నియోజకవర్గంలో వ్యతిరేకత ఉన్నవారిని మరో నియోజకవర్గంలో అభ్యర్థిగా ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు విజయనగరం జిల్లా రాజాం సిట్టింగ్ ఎమ్మెల్యే కంబాల జోగులపై వ్యతిరేకత ఉంది. ఆయనను తీసుకొచ్చి విశాఖ జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థిని చేశారు. పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబురావు తప్పించారు. ఆయనకు రాజ్యసభ పదవిని కట్టబెట్టారు. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో కంబాల జోగుల జాడలేదు. అలాగని గొల్ల బాబురావు సైతం పట్టించుకోవడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ కు భరోసా ఇచ్చిన నేత లేరు.అయితే ఒకటి రెండు నియోజకవర్గాలే కాదు.. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో వైసీపీకి సరైన నాయకత్వం లేదు. ఎన్నికలకు ముందు చేసిన ప్రయోగాలు వికటించి చాలామంది నేతలు పార్టీకి దూరమయ్యారు. ఎన్నికలకు ముందు కొందరు పార్టీని వీడారు. ఎన్నికల తరువాత మరికొంతమంది పార్టీకి గుడ్ బై చెప్పారు. ఎన్నికలకు ముందు పక్కకు తప్పించిన నేతలు అసంతృప్తితో ఉన్నారు. అప్పటి నుంచే వారు ప్రత్యర్థులతో చేతులు కలిపారు. అటువంటివారు వైసిపి క్యాడర్ను పట్టించుకునే స్థితిలో లేరు. పైగా తమ వెంట మెజారిటీ క్యాడర్ను టిడిపిలోకి తీసుకెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇలా ఎలా చూసుకున్నా వైసీపీకి ఇవి ఇబ్బందికర పరిణామాలే.2019 ఎన్నికల్లో 151 అసెంబ్లీ,22 పార్లమెంట్ స్థానాలతో అద్భుత విజయం సాధించింది వైసిపి.తాజా ఎన్నికల్లో అంతే సంచలనం సృష్టిస్తూ ఓటమి పాలైంది. పార్టీకి భవిష్యత్తు లేదనుకుంటున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పార్టీని వీడేందుకు సిద్ధపడుతున్నారు. మరి కొందరు రాజకీయంగా సైలెంట్ అవుతున్నారు. కొత్తవారు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు తీసుకునేందుకు ముందుకు రావడం లేదు. గత ఐదేళ్లుగా ఇన్చార్జిలుగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చేశారు. ఈ ఐదేళ్లు కష్టపడినా తమకు టిక్కెట్ దక్కుతుందన్న గ్యారెంటీ కూడా చాలామందిలో లేదు. అందుకే పార్టీ భారాన్ని మోసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.దీంతో వైసీపీకి నియోజకవర్గస్థాయిలో నాయకత్వ కొరత స్పష్టంగా కనిపిస్తోంది.

# మద్యపానం - వ్యసన విముక్తి కార్యక్రమం

కర్నూలు(విజయ సారథి):నవోదయము 2.0 నాటుసారా నిర్మూలన కార్యక్రమం తో పాటు కేర్ మద్యపానం - వ్యసన విముక్తి కలిగించే కార్యక్రమం కర్నూలు పరిధిలో మునగాల పాడు గ్రామంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి కేర్ కమిటీకి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్ఫోర్స్మెంట్ )రాజశేఖర్ గౌడ్,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణ రెడ్డి, కేర్ సభ్యులు జనార్దన్ ఆల్కహాల్ అనొనీమస్ ఎన్జీవో రాజేంద్రప్రసాద్, కర్నూల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ఈఎస్టీఎఫ్సిఐ రాజేంద్ర ప్రసాద్,ఎస్సై లు నవీన్ బాబు, వెంకటరాజు మరియు సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యసన విముక్తి గురించి ప్రసంగించడమైనది.నాటుసారా మరియు బాధ్యతారహితంగా మద్యం సేవించే వ్యసనం వల్ల వచ్చు ఆరోగ్య సమస్యలు, ఇతర అనర్థాల గురించి చక్కగా వివరించడం జరిగింది. ప్రతి రెండవ శనివారము మరియు నాలుగో శనివారము ఈవ్యసన విముక్తికై ఒక కార్యక్రమం పూర్తిగా నిర్వహించడం జరుగుతుంది. తదుపరి నాటుసారా తయారీ మానుకున్న వారికి వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను పొందేటట్లు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందు జాబితాను తయారు చేయుటకు ఒక ప్రత్యేక బృందమును ఏర్పాటు చేయడమైనది వారికి తమ పేర్లు ఇచ్చిన ఎడల వారు ఏ ఏ రంగాలలో నైపుణ్యం ప్రదర్శించగలరో అటువంటి వారికి శిక్షణను ఇప్పించి తదుపరి ఉపాధి పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది.





# తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత' ఎఫెక్ట్...

## 38 మంది మావోయిస్టుల లొంగుబాటు
## ఛత్తీస్గఢ్లో వివిధ కేడర్లలో పనిచేసిన సభ్యులు
## లొంగిపోయినవారికి తక్షణ ఆర్థిక సహాయం అందజేత
## ఈ ఏడాది ఇప్పటివరకు 265 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం మే 10,తెలంగాణ ప్రభుత్వ కల్పిస్తున్న పునరావాస విధానాలు, శాంతియుత జీవనంపై ఆశతో, నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్గఢ్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట ఈ 38 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు పార్టీ సభ్యులు, 16 మంది మిలీషియా సభ్యులు, ఏడుగురు గ్రామ కమిటీ సభ్యులు, ఆరుగురు క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ సభ్యులు, ముగ్గురు చేతన నాట్యమంచ్ సభ్యులు, నలుగురు గెరిల్లా రివల్యూషనరీ డిస్ట్రిక్ట్ సభ్యులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. లొంగిపోయిన వారికి పునరావాసం నిమిత్తం ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సహాయంగా చెక్కులను ఎస్పీ అందజేశారు.జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలనుకునే పార్టీ సభ్యులు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా జిల్లా ఉన్నతాధికారులను వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, నేరుగా గానీ సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన పార్టీ సభ్యుల జీవనోపాధికి, పునరావాసానికి ప్రభుత్వం తరపున అన్ని రకాల ప్రయోజనాలు అందేలా జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. "తెలంగాణ ప్రాంతానికి చెందిన అగ్రశ్రేణి మావోయిస్టు నాయకులు జనజీవన స్రవంతిలో కలవాలనుకుంటే, వారికి ప్రత్యేక నగదు పురస్కారాలు, ఇతర పునరావాస సౌకర్యాలు తక్షణమే అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తుంది" అని ఆయన తెలిపారు.

# అప్పుడు మేకపోతు గాంభీర్యం.. ఇప్పుడు భయం భయం.. ఉద్రిక్తతలపై మాటమార్చిన పాకిస్థాన్

భారత సైన్యం తమపై దాడిచేస్తే ఎదురుదాడికి దిగుతామని ఇటీవల మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన పాకిస్థాన్ ఇప్పుడు మాట మార్చింది. పాకిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తమపై చేస్తున్న సైనిక దాడిని ఇక్కడితో ఆపితే తాము కూడా ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఇరుదేశాల మధ్య దాడులవల్ల పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి కుదేలవుతుందని, ప్రజల పరిస్థితులు అధ్వాన్నంగా మారే ప్రమాదం ఉందని ఇషాక్ దార్ అన్నారు. ఈ యుద్ధ వాతావరణాన్ని రూపుమాపడం కోసం న్యూఢిల్లీతో చర్చలు జరపడానికి ఇస్లామాబాద్ సిద్ధంగా ఉందని దార్ అన్నట్లు అక్కడి అధికారిక వర్గాలు తెలిపాయి.భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పరిస్థితులు చేయిదాటకముందే దాడుల నివారణకు చర్యలు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇరుదేశాలకు సూచించారు.



ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.గురువారం రాత్రి నుంచి పాకిస్థాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాలపైకి వరసగా డ్రోన్లు ప్రయోగించింది. ముఖ్యంగా శ్రీనగర్ విమానాశ్రయాన్ని, అవంతీపొరా వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకొని డ్రోన్లను ప్రయోగిస్తూ.. విఫలయత్నం చేస్తుండగా, దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది.

# ఆపరేషన్ సిందూర్లో.. ఐదుగురు టాప్ ఉగ్రవాదులు హతం

న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా మే 7న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో ఐదుగురు టాప్ ఉగ్రవాదులు హతమయ్యారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)తోపాటు పాకిస్థాన్లోని 9 కీలక ఉగ్రవాద స్థావరాలు, శిక్షణ కేంద్రాలను భారత సైనిక దళాలు ధ్వంసం చేశాయి. సుమారు వంద మంది ఉగ్రవాదులు మరణించారు. మృతుల్లో పాకిస్థాన్కు చెందిన ఐదుగురు టాప్ ఉగ్రవాదులు ఉన్నట్లు ఆర్మీ వర్గాలు గుర్తించాయి.ముదస్సర్ ఖాదియన్ ఖాస్ అలియాస్ ముదస్సర్ అలియాస్ అబూ జుందాల్. లష్కరే తోయిబాతో సంబంధమున్న ఉగ్రవాది. మురిద్కేలోని మర్కజ్ తైబా ఇన్చార్జ్. 2008 ముంబై దాడుల్లో సజీవంగా పట్టుబడిన ఏకైక ఉగ్రవాది అజ్మల్ కసబ్ ఈ శిబిరంలోనే శిక్షణ పొందినట్లు ఒప్పుకున్నాడు. 26/11 దాడుల్లో పాల్గొన్న మరో ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ కూడా ఇక్కడే శిక్షణ పొందినట్లు సమాచారం.కాగా, పాకిస్థాన్లోని ప్రభుత్వ స్కూల్లో గ్లోబల్ టెర్రరిస్ట్ హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ నేతృత్వంలో ముదస్సర్ అంత్యక్రియలు జరిగాయి. పాకిస్థాన్ సైన్యం గౌరవ వందనం సమర్పించింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్, పంజాబ్ ప్రావిన్స్ సీఎం మరియం నవాజ్ తరపున ఉన్నత సైనిక అధికారులు పుష్పగుచ్ఛం ఉంచారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో ఉన్న పాకిస్థాన్ ఆర్మీ అధికారి, పంజాబ్ ప్రావిన్స్ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ తదితరులు ఈ అంత్యక్రియలకు హాజరయ్యారు.హాఫీజ్ ముహమ్మద్ జమీల్, జైష్-ఎ-మొహమ్మద్ (జేఈఎం)తో సంబంధం ఉన్న టాప్ ఉగ్రవాది. జెఈఎం వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజార్ బావమరిది. పాకిస్తాన్లోని బహవల్పూర్లో మర్కజ్ సుభాన్ అల్లాహ్ ఇన్చార్జ్. జేఈఎంవైపు యువతను ప్రేరేపించడం, నిధుల సేకరణలో చురుకుగా పాల్గొన్నాడు.కాగా, జేఈఎం వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజార్ తరచుగా బహవల్పూర్ను సందర్శించేవాడు. మే 7న ఇక్కడి ఉగ్రవాద శిబిరంపై జరిగిన దాడిలో అజార్ కుటుంబ సభ్యులు, నలుగురు అనుచరులతో సహా పది మంది మరణించినట్లు ఆ వర్గాలు తెలిపాయి.3. మహ్మద్ యూసుఫ్ అజార్ అలియాస్ ఉస్తాద్ జీ అలియాస్ మొహమ్మద్ సలీం. ఇతడు కూడా జైష్-ఎ-మొహమ్మద్ (జేఈఎం)లో టాప్ ఉగ్రవాది. మసూద్ అజార్ బావమరిది. జేఈఎంలో ఆయుధ శిక్షణ నిర్వహించాడు. జమ్ముకశ్మీర్లోని ఉగ్రవాద దాడులతోపాటు 1999లో ఐసీ-814 విమానం హైజాక్లో (కాందహార్ హైజాకింగ్)లో పాల్గొన్నాడు. విమాన ప్రయాణికుల బందీలకు బదులుగా మసూద్ అజార్ను భారత్ నాడు విడుదల చేసింది.

# పాకిస్తాన్కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు : అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్ : అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు అని హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు అని ఆయన గుర్తు చేశారు.జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి అని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు. మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

# భారత్ వైమానిక దాడుల్లో.. పాకిస్థాన్లోని 8 సైనిక స్థావరాలు ధ్వంసం



న్యూఢిల్లీ: సరిహద్దుల్లో పాకిస్థాన్ దాడులకు భారత్ ధీటుగా సమాధానం ఇస్తున్నది. శనివారం భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) చెందిన యుద్ధ విమానాలు పాకిస్థాన్లోని 8 సైనిక స్థావరాలను ధ్వంసం చేశాయి. రాడార్ యూనిట్లు, మందుగుండు సామగ్రి డంప్లను ఎయిర్ లాంచ్డ్ ప్రెసిషన్ ఆయుధాలతో నాశనం చేశాయి. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ చేపడుతున్న సైనిక దాడుల గురించి రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు మీడియాకు వివరించారు.కాగా, పాకిస్థాన్ దాడులకు ప్రతిస్పందనగా ఆ దేశంలోని రఫీకి, మురిద్, చక్లాలా, రహీం యార్ ఖాన్, సుక్కూర్, చునియన్, పస్రూర్, సియాల్కోట్లోని సైనిక లక్ష్యాలను ఐఏఎఫ్ యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు.మరోవైపు శనివారం భారత్ చేపట్టిన వైమానిక దాడుల్లో పాకిస్థాన్లోని సాంకేతిక మౌలిక సదుపాయాలు, కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు, రాడార్ సైట్లు, ఆయుధ నిల్వ ప్రాంతాలు ధ్వంసమయ్యాయని కల్నల్ సోఫియా ఖురేషి చెప్పారు. భారత దళాలు గుర్తించిన పాకిస్థాన్కు చెందిన సైనిక లక్ష్యాలపై మాత్రమే ఖచ్చితమైన దాడులు చేపట్టినట్లు వివరించారు.

# హరీష్ నోట... చంద్రబాబు మాట...

## టీడీపీ బాధ్యతలా

మెదక్, మే 10, ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణపై దృష్టి పెట్టారా? టిడిపిని బలోపేతం చేయాలని చూస్తున్నారా? టిడిపి రాష్ట్ర పగ్గాలు సమర్థవంతమైన నేతకు అప్పగించాలని భావిస్తున్నారా? ఇప్పటికే ఆ నేత దొరికారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఏపీలో మాదిరిగా తెలంగాణలో సైతం బిజెపితో జతకట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అంతకుముందు సరైన నేతకు టిడిపి పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నారు. గత కొద్దిరోజులుగా చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. కొద్ది రోజుల్లో టిడిపి రాష్ట్ర పగ్గాలు ఓ నేతకు అప్పగిస్తారని తెగ ప్రచారం నడుస్తోంది.2023 తెలంగాణఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. కాసాని జ్ఞానేశ్వర్ కు టిడిపి రాష్ట్ర పగ్గాలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాలను కూడా పెంచారు. అయితే ఇంతలో అప్పటి జగన్ సర్కార్ చంద్రబాబును అరెస్టు చేసింది. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా చంద్రబాబు జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగడంతో.. టిడిపి పోటీకి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది. అయితే ఆ నిర్ణయంతో మనస్థాపానికి గురైన కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. దాని భర్తీపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఫోకస్ చేసినా.. నియామకం మాత్రం చేపట్ట లేకపోయారు.అయితే ఇటీవల చాలా రకాల పేర్లు తెరపైకి వచ్చాయి. నందమూరి సుహాసిని, అరవింద్ కుమార్ గౌడ్.. ఇలా చాలామంది ప్రముఖుల పేర్లు వినిపించాయి. అయితే ఇప్పుడు మాజీ మంత్రి హరీష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బి ఆర్ఎస్ కు చెందిన హరీష్ రావు పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. అందుకే పార్టీ మారతారని.. తెలుగుదేశం పార్టీ పగ్గాలు అందిస్తే తీసుకుంటారని తెలంగాణలో కొత్త టాక్ మొదలైంది. అందుకు తగ్గట్టుగానే హరీష్ రావు ఇటీవల చంద్రబాబును పొగుడుతున్నారు. చాలా వేదికల వద్ద చంద్రబాబు గొప్పతనం ప్రస్తావిస్తున్నారు. దీంతో హరీష్ రావు తెలుగుదేశం పార్టీలో చేరడం ఖాయమని ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది. తొలు త హరీష్ కుమార్ బిజెపిలోకి వెళ్తారని టాక్ నడిచింది. కానీ అక్కడకు వెళ్తే సాధారణ గౌరవం మాత్రమే దక్కుతుందని.. టిడిపిలోకి వెళ్తే నాయకత్వ బాధ్యతలు ఇస్తారని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ఇటీవల బిఆర్ఎస్ ఆవిర్భావ సభ జరిగిన సంగతి తెలిసిందే.

## శుభోదయహాస్పిటల్ ఆధ్వర్యంలో వరల్డ్ లూపస్ డే




తిరుపతి(విజయ సారథి):వరల్డ్ లూపస్ డే సందర్భంగా తిరుపతి నడిబొడ్డు లోపల బాబు జగ్జీవన్ రామ్ పార్క్ నందు ఏర్పాటుచేసిన శుభోదయం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బాలకృష్ణ నాయక్, శుభోదయం హాస్పిటల్ అధినేత డాక్టర్ దామోదరం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ రెడ్డప్ప, ఈస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసులు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉదయగిరి రఘు, సెక్రటరీ చంగల్ రాయులు, పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగిందని తెలియజేశారు.

## దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురి కావొద్దు
### సోషల్ మీడియాలో పుకార్లను వ్యాపింప చేయొద్దు.

కర్నూలు(విజయ సారథి):దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.విపత్తుల నిర్వహణ శాఖ అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ హోంగార్డ్స్, పోలీస్, రెవెన్యూ, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది, హాస్పిటల్స్ తదితర విభాగాలు అన్నీ సమన్వయంతో 24/7 పని చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.అవసరమైన వస్తువులు, రేషన్, మందులు, నూనె (ఇంధనం) తదితర నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ప్రజలను తరలించడానికి, ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఉంచడానికి తగిన జిల్లా ఆకస్మిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు..సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు, ట్రోల్‌లను వ్యాపింప చేయకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ప్రజలు అనవసరమైన భయాందోళనలకు గురి కావొద్దు అని కలెక్టర్ పేర్కొన్నారు.జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అత్యవసర పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ప్రజలు ఎలా ప్రవర్తించాలి అని, ఎప్పటికప్పుడు వీడియో లు విడుదల చేస్తారని, వాటిని చూసి అవగాహన పొంది, అనుసరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా పేలుడు పదార్థాలు కనుగొన్నట్లయితే వెంటనే పోలీస్, రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాగే ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలని, జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కాండ్రేగుల గ్రామంలో 11 కె.వి కరెంటు లైన్ ను ఇళ్లమధ్య నుండి తొలగించేందుకు కృషి చేస్తా

### జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో స్థానిక వినాయక నగర్ లో ఇళ్ళ మధ్య నుంచి 11 కె.వి కరెంటు లైన్ తొలగించే విధంగా కృషి చేయాలని జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ నీకాండ్రేగుల గ్రామ ప్రజలు తెలిపారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా కాలనీలో 11 కె.వి కరెంట్ లైను చాలా క్రింద నుండి వేశారు అని, చేతికి అందేవిధంగా ఉండటం వల్ల జనం ఇబ్బంది పడుతున్నారు అని, 11 కె.వి కరెంటు లైన్ వల్ల చాలా ప్రమాదాలుమా ఊర్లోజ రుగుతు న్నాయని,సంవత్సరం క్రితం ఇరిపాక గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ డ్రైవర్ ఈ రోడ్డున వచ్చి11 కె.వి వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని, ఇల్లు కట్టడానికి వచ్చిన తాపీ మేస్త్రి కి కరెంట్ షాక్ కొట్టిందని తెలియజేశారు. తుమ్మలపల్లి రమేష్ వెంటనే స్పందించి జగ్గంపేట ఎలక్ట్రికల్ డి ఈ తో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది, సాధ్యమైనంత త్వరగా ఈ కరెంట్ లైన్ ను ఇళ్ల మధ్య నుంచి కాకుండా వేరే ప్రదేశం నుంచి పంపే విధంగా కృషి చేయాలని కోరారు, వీలైనంత త్వరగా సమస్య పరిష్కరానికి కృషి చేస్తాం అని అలాగే ఈ సమస్యను కూటమి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగిళ్ళ ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి సమస్య త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తుమ్మలపల్లి రమేష్ తెలియజేశారు.

## శ్రీ మఠంలో నరసింహ జయంతి పూజలు

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్రస్వామి మఠంలో శనివారం నరసింహ జయంతిని పురస్కరించుకొని పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే మూల బృందావనానికి అర్చకులు విశేష ఫల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు వివిధ రకాల పూలు బంగారు కవచాలతో అలంకరించారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ సంస్థాన పూజలలో భాగంగా శ్రీమన్ మూల రామదేవుడికి ప్రత్యేక పూజలు అనంతరం అహోబిలం నరసింహ దేవుడికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మూల రాములకు సంతాన గోపాలకృష్ణులకు లక్ష్మీనరసింహస్వామి విగ్రహాలకు పీఠాధిపతి బంగారు హారాలు, పూలు కనకాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పవిత్రమైన ఘట్టాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.



## అమరవీరుడు మురళీనాయక్ కు నివాళి అర్పించిన జిల్లా దేశం నేతలు

కర్నూలు(విజయ సారథి):జమ్ముకాశ్మీర్ లో విధులు నిర్వహిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన జవాను మురళీనాయక్ సరిహద్దులో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందారు. శనివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర, పార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీరజవాను మురళీనాయక్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 2022లో అగ్నివీర్ జవాన్ సైన్యంలో చేరిన మురళీనాయక్ సరిహద్దులో జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందారని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణి ప్రార్థించారు. ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్న పాకిస్తాన్ను అణచివేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడి గారికి యావత్ భారతావని




అండగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతు తెలిపారని, ఉగ్రవాదంపై ఎటువంటి చర్యలు చేపట్టినా ప్రతి పౌరుడు మద్దతు తెలపాలని కోరారు.డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వర రావు యాదవ్ ని సత్కరించిన దేశం నేతలుతెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్ ని కర్నూలు జిల్లా కో ఆపరేటివ్ మార్కెట్ సొసైటీ చైర్మన్ గా నియమించి తెలుగుదేశంపార్టీ బీసిల పార్టీ అని మరోసారి రుజువు చేసిందని కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు పాలకుర్తి తిక్కారెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సీడ్స్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వై. నాగేశ్వరరావు యాదవ్ కి శాలువ వేసి సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో శ్రీయుతులు పోతురాజు రవికుమార్, ధరూర్ జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, జె.పుల్లయ్య, కాకర్ల లక్ష్మీనారాయణ, చంద్రకాంత్, ఎల్.వి.ప్రసాద్, రజక రాంబాబు, పేరపోగు రాజు, రెడ్డిపోగు బజారి, శేక్షా, నరసింహం మొదలగు వారితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవాన్ మురళి నాయక్ కు కాంగ్రెస్ నివాళి

### :సిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష

కర్నూలు(విజయ సారథి):వీర జవాన్ మురళి నాయక్ కు కర్నూల్ జిల్లా కాంగ్రెస్ నివాళులర్పిస్తుందని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష తెలియజేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యుద్ధంలో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటమునకు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం జిలాని భాష మాట్లాడుతూ దేశం కోసం యుద్ధ భూమిలో వీరమరణం పొందిన మురళి నాయక్ కు కాంగ్రెస్ పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తుందని ఆయన మరణ వార్తగ్భ్రాంతికి గురిచేసిందని మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని జిలాని భాష తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షులు యం సుధాకర్ బాబు మాట్లాడుతూ వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియ




జేస్తున్నామని దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని సుధాకర్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఏ వెంకట సుజాత,షేక్ రియాజుద్దీన్, సయ్యద్ ఖాద్రీ పాష, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ అభి నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన తారు రోడ్డునిర్మాణాలు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### :కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశం

కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం లో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్డు నిర్లక్ష్యాని గురయ్యాయి. కొన్నింటికి నిధులుమంజూరైనా ప్రజాప్రతినిధులుతారురోడ్లువేయలేకపోయారుదీంతో ఆ గ్రా మాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించడంతో గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. ముందుగా శుక్రవారం కిర్లంపూడి ప్రత్తిపాడుఅండ్ బి రోడ్ నుండి సింహాద్రిపురం గ్రామం పోవురోడ్లో తారు రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామం నుండి వీరవరం రోడ్డు పనులను పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ మరియు ప్రజా ప్రతినిధులు కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలతో రోడ్లు నిర్మాణం జరగాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నియోజవర్గంలోని గ్రామీణ రోడ్లకు శరవేగంగా తారు రోడ్లు వేయించి గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు. ఎన్నో ఏళ్లగా గుంతల రోడ్లతో విసిగిపోయిన ప్రజలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎంపీపీ తోట రవి, వైసీపీ నాయకుడు తోట గాంధీ, కిర్లంపూడి ఎంపీడీవో బాయి శెట్టి హరికృష్ణ, వీరం రెడ్డి కాశి బాబు, నీలం శ్రీను, తూము కుమార్, చదరం చంటి, పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, ఏఈ పివి నారాయణ కంచుమర్తి రాఘవ, సిద్దు, స్వామి, గొల్లపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు




## కాండ్రేగుల గ్రామం లో క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ కిట్లు అందజేసిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



కాకినాడ(విజయ సారథి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలకు కిట్లను కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన ఐటీ టీం నాలుగు రోజులు క్రితం అందజేశారు. ఆ సభ్యత్వ కిట్లు ను శనివారం జగ్గంపేట నియోజకవర్గం కాండ్రేగుల గ్రామంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అయా క్రియాశీలక సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి క్రియాశీలక సభ్యులకు ఐదు లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తున్నారని ఇది రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ రాజకీయ పార్టీ చేయడం లేదని, ఇంత మంచి కార్యక్రమం తీసుకున్న పవన్ కళ్యాణ్కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ క్రియాశీలక సభ్యత్వాకెట్లను అన్ని గ్రామాలకు పంపించడం జరిగిందని కాబట్టి ఆయా క్రియాశీలక వాలంటీర్లు ప్రతి క్రియాశీలక సభ్యులకు అందజేయాలని కోరారు.

## నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోండి

### దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.నంద్యాల(విజయ సారథి):డోన్ పట్టణంలో ఈ విద్యా సంవత్సరం నుండి నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి కేంద్రీయ విద్యాలయ అధికారులను ఆదేశించారు. శనివారం డోన్ పట్టణంలో ఐటిఐ కాలేజీలో ఈ ఏడాది నూతన కేంద్రీయ విద్యాలయ ప్రారంభానికి అవసరమయ్యే తాత్కాలిక భవనాలను పరిశీలించారు.డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభానికి అనుమతులు వచ్చిన నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ను కలెక్టర్



ఆదేశించారు. ప్రస్తుతం కేంద్రీయ విద్యాలయ భవనాలు నిర్మాణంలో లేనందువల్ల తాత్కాలి ఏర్పాటుకు ప్రభుత్వ ఐటిఐ కాలేజీ భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులు, టాయిలెట్లు త్రాగునీటి వసతి ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. డోన్ పట్టణ సమీప ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనాల నిర్మాణానికి గుర్తించిన 9.5 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత స్థలంలో విద్యుత్ స్తంభాలు, సర్వీస్ వైర్ల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు.దొరపల్లిగుట్ట హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం - జిల్లా కలెక్టర్అనంతరం డోన్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న దొరపల్లిగుట్టలో నిర్మించనున్న హౌసింగ్ కాలనీ కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ కాలనీలో 1554 గృహాలు మంజూరు కాగా 766 మంది లబ్ధిదారులు గృహాలు పూర్తి చేసుకున్నారని హౌసింగ్ ఏఈ కలెక్టర్ కు నివేదించారు. గుట్టపై గృహాలు మంజూరు కావడం వల్ల త్రాగునీటి వసతి, రహదారి సౌకర్యం ఇబ్బందిగా ఉన్నట్లు కలెక్టర్ కు వివరించారు. వాటర్ గ్రిడ్ ద్వారా పైప్ లైన్ వేసి శాశ్వత ప్రాతిపదికన నీటి సరఫరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి వసతితో పాటు రహదారి సౌకర్యం, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మిగిలిన లబ్ధిదారులు ముందుకు వచ్చి గృహాలు నిర్మించుకునేందుకు ప్రోత్సహించాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డోన్ ఆర్డీవో నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, తాసిల్దార్ నాగమణి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, డిప్యూటీ డిఇఓ సుధాకర్ రెడ్డి, హౌసింగ్ డిఈ కృష్ణారెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## భారత్–పాక్ యుద్ధం.. ఢిల్లీకి తెలుగు స్టూడెంట్స్

న్యూఢిల్లీ, మే 10: భారత్ - పాకిస్తాన్ ఉద్రిక్తతల నడుమ జమ్ముకాశ్మీర్, పంజాబ్ నుంచి పలువురు తెలుగు విద్యార్థులు ఢిల్లీకి చేరుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 70 మంది విద్యార్థులు దేశరాజధానికి వచ్చేశారు. నిన్న (శుక్రవారం) రాత్రి పంజాబ్‌లో బ్లాక్ ఔట్ ఇచ్చారు. యూనివర్సిటీలను టార్గెట్ చేసినట్టు అనుమానం రావడంతో.. వెంటనే వెళ్లిపోవాలని కాలేజీ యాజమాన్యం ఆదేశాలు ఇచ్చింది. దీంతో తెలుగు విద్యార్థులను ప్రభుత్వాలు ఢిల్లీకి తీసుకొస్తున్నాయి. ఈ సందర్భంగా ఢిల్లీకి వచ్చిన పంజాబ్ లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థులు.. ఏబీఎన్–ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ (రాజూవతీజీబితినీని ాతినిటనీనీతీ) తర్వాత పాకిస్థాన్ గత రెండు రోజులుగా డ్రోన్ ఎటాక్స్ చేస్తోందని.. ఆ డ్రోన్స్ అన్నీ తమ యూనివర్సిటీపై నుంచి వెళ్లాయన్నారు.డ్రోన్స్‌ను చూసిన యూనివర్సిటీ యాజమానం మమ్మల్ని వెంటనే వెళ్లిపోవాలని చెప్పారన్నారు. అమృత్‌సర్, జలంధర్ లాంటి సున్నితమైన ప్రదేశాల్లో బ్లాక్ ఔట్, రెడ్ అలర్ట్‌లు జారీ చేసినట్లు తెలిపారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com